యువత చేతుల్లోనే దేశ భవిత

రాజాం జీఎంఆర్ ఐటీ విద్యార్థులతో కలెక్టర్ సూర్యకుమారి ముఖాముఖి

విశాలాంధ్ర-రాజాం : భారతదేశ బంగారు భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతను కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి పేర్కొన్నారు. 17 ఏళ్ళునిండిన యువతీ, యువకులు ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. రాజాం జీఎంఆర్. ఐటీ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలోక్టరాల్ పార్టిసిపేషన్) సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు ఆవశ్యకతను తెలుసుకోవాలని పేర్కొన్నారు. సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని, సగటు పౌరుడిగా తమ ప్రాథమిక కర్తవ్యాలను నిర్వర్తించాలని హితవు పలికారు. ఓటు హక్కును సక్రమంగా వినియోగించటం ద్వారా మెరుగైన సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఓటును ఎట్టి పరిస్థితుల్లోనూ అమ్ముకోవద్దని యువతను కలెక్టర్ హెచ్చరించారు. ఓటు విలువను తెలుసుకోవాలని, భావి తరాల వారికి తెలియజేయాలని చెప్పారు. కళాశాల యువత సౌలభ్యం కొరకు స్థానికంగా బి.ఎల్.వో.ను అందుబాటులో ఉంచుతామని కలెక్టర్ ఈ సందర్భంగా చెప్పారు.

యువత ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలి

యువత ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని వాటి సాధనకు అహర్నిశలూ శ్రమించాలని కలెక్టర్ సూర్యకుమారి సూచించారు. ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ జి.ఎం.ఆర్. ఐటీ కళాశాల విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి నిర్వహించారు. ఈ క్రమంలో తన జీవిత విశేషాలను విద్యార్థులతో పంచుకున్నారు. విద్యార్థి జీవితానికి.. ఉద్యోగ జీవితానికి ఉన్న తేడాను విద్యార్థులకు వివరించారు. తను ఈ స్థాయికి చేరుకునే క్రమంలో ఎదురైన పరిస్థితులు ఎదుర్కొన్న తీరును వివరించారు. ప్రస్తుత సమాజంలో జరిగే అవినీతికి లంచం తీసుకొనే వారు ఎలా అయితే బాధ్యులు అవుతారో.. లంచం ఇచ్చే వారు కూడా అంతే బాధ్యులు అవుతారని ఒక విద్యార్థి అడిగిన ప్రశ్నకు కలెక్టర్ బదులిచ్చారు. ప్రస్తుతం అమలవుతున్న పథకాలు, అభివృద్ధి పనులు, ఇతర అంశాలపై విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు కలెక్టర్ కూలంకషంగా సమాధానాలు ఇచ్చారు. సమావేశంలో చీపురుపల్లి ఆర్డీవో అప్పారావు, ఎస్.డి. సి. పద్మావతి, జి.ఎం.ఆర్. ఐటీ డైరెక్టర్ జె. గిరీష్, ప్రిన్సిపాల్ ఎస్.ఎల్.ఆర్.వి.ఎస్. ప్రసాద్ స్థానిక రెవెన్యూ అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వాహనాల దొంగలు అరెస్టు

విజయనగరం ఇన్‌ఛార్జ్ డీఎస్పీ శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: విజయనగరం పట్టణంలో ఇటీవల జరిగిన మోటారు సైకిళ్ళు దొంగతనం కేసుల్లో నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు విజయనగరం ఇన్చార్జి డిఎస్పి ఆర్. శ్రీనివాసరావు తెలిపారు. 1వ పట్టణ పోలీసులు అరెస్టు చేసి, వారి వద్ద నుండి నాలుగు మోటారు సైకిళ్ళను (2 పల్సర్ మోటా రు సైకిళ్ళు, ఒక గ్లామర్ బైక్, ఒక రాయల్ ఎన్ఫీల్డ్ బుల్లెట్) స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. 1వ పట్టణ పోలీసు స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడిం చారు. మోటారు సైకిళ్ల చోరీ కేసులను చేధించుటకు విజయనగరం జిల్లా ఎస్పీ ఎం. దీపిక ఆదేశాలతో 1వ పట్టణం ఇన్స్పెక్టర్ బి.వెంకటరావు ఆధ్వర్యం లో ఒక ప్రత్యేక బృందం ఈ తరహా నేరాలకు పాల్పడే పాత నేరస్థులపై నిఘా పెట్టింది. ఇందులో భాగంగా 1వ పట్టణ ఎస్ఐ వి. అశోక్ కుమార్, సిబ్బంది ఈనెల18న కె.ఎల్.పురం జంక్షన్ వద్ద మధ్యాహ్నం వాహనాలు తనిఖీచేస్తుండగా ఒక వ్యక్తి రాయల్ ఎన్ఫీల్డ్ బైక్‌పై గజపతినగరం వైపు వెళ్తున్న వ్యక్తిని పోలీసులు ప్రశ్నించగా, ఆ వ్యక్తి చెప్పిన సమాధానాలు సంతృప్తికరంగా లేక అనుమానంతో, మరింత లోతుగా విచారణచేసారు. ఈ విచారణలో పొటిపిరెడ్డి నవీన్ (ఎ-1) తాను మోటారు సైకిళ్ళను దొంగతం చేసి, తన స్నేహితుడు శ్రీకాకుళం జిల్లా కంచిలి మండలం, పురుషోత్తంపురంకు చెందిన వంకల రవి(ఎ-2) ద్వారా విక్రయిస్తుంటానని తెలిపారు. నవీన్ ఇచ్చిన సమాచారంతో(ఎ-2) వంకల రవిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకొని, విచారణ చేయగా, నిందితులు దొంగిలించిన బైక్‌లు శ్రీకాకుళం జిల్లా కంచిలి మండలం, గొల్ల కంచిలి గ్రామానికి చెందిన (ఎ-3) కొల్లి కిరణ్ కుమార్, సోంపేటకు చెందిన (ఎ-4) సామంతుల సుదర్శన్ సహకారంతో నకిలీ రిజిస్ట్రేషను డాక్యుమెంట్లును సృష్టించి వాహనాలను విక్రయిస్తున్నట్లు దర్యాప్తులో తేలిందని స్పష్టం చేశారు. చోరీలకు పాల్పడుతున్న నిందితులను అదుపులోకి తీసుకోవడంలో వ్యవహరించిన పోలీస్ సిబ్బందిని డిఎస్పి అభినందించారు.

బొత్స సతీమణి ఝాన్సీలక్ష్మి కి ఘన స్వాగతం

విశాలాంధ్ర-చీపురుపల్లి: కొత్త అగ్రహారం ఆర్య సమాజంలో జరుగుతున్న ప్రత్యేక కార్యక్రమానికి మంత్రి బొత్స సత్యనారాయణ సతీమణి మాజీ పార్లమెంట్ సభ్యులు డా॥ బొత్స ఝాన్సీలక్ష్మి పాల్గొన్నారు. ఈమెకు వేదమంత్రాలతో ఘనంగా స్వాగతం పలికారు. కార్యనిర్వకులు అనంతరం ఆమెని దుస్సాలువతో సన్మానం చేసి మెమెంటో అందజేశారు. ఆమెతో పాటు చీపురుపల్లి ఎంపీపీ ఇప్పిలి వెంకట నరసమ్మ, జడ్పీటీసీ సభ్యులు వలిరెడ్డి శిరీష, మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ దన్నాన జనార్దన్, మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, పత్తికాయవలస ఇటకర్లపల్లి సర్పంచ్ మీసాల వెంకటరమణ, మాజీ సర్పంచ్ దన్నాన పద్మావతి, వార్డు మెంబెర్ మహంతి లక్ష్మి, శివాలయం డైరక్టర్ ప్రభాత్‌కుమార్, అద్దురి రామకృష్ణ, మహంతి వేణు, లక్ష్మణ్, జన, బైరెడ్డి కామేష్, డబ్బాడ ఆనంద్, ఆర్య సమాజం ప్రతినిధులు పాల్గొన్నారు.

గృహప్రవేశాలకు సన్నద్ధం కావాలి

విశాలాంధ్ర-గుర్ల: గృహప్రవేశాలుకు లబ్ధిదారులు సన్నిధిం కావాలని ఎంపిపి పొట్నూరు ప్రమీల కోరారు హౌసింగ్ డే పురస్కరించుకొని శనివారం గూడెం లేఅవుట్లో సందర్శించి సభ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా జగనన్న లేఔట్ లో నిర్మిస్తున్న గృహనిర్మాణాలను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేయాలని కోరారు లబ్ధిదారులకు ఏమైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు సమావేశంలో వైసిపి నాయకులు పొట్నూరు సన్యాసి నాయుడు, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె వి సూర్యనారాయణ రాజు, జెడ్పీటీసీ అప్పల నాయుడు, వైస్ ఎంపీపీ తిరుపతి రావు, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు మధు, స్థానిక సర్పంచ్ లక్ష్మణరావు, అప్పలరాజు, హౌసింగ్ ఏఈ, ఎంపీడీవో కళ్యాణి వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పాల్గొన్నారు.

మెట్టవలస గ్రామంలో పులి పాదముద్రలు

భయాందోళనలో గ్రామస్తులు

విశాలాంధ్ర-బొబ్బిలి: మండలం మెట్టవలస గ్రామం పొలాలలో శనివారం పులి అడుగులు కొంత మంది రైతులకు కనబడటంతో స్థానిక ప్రజలు భయాందోళనకు చెందుతున్నారు. పులి అడుగు జాడలను అటవీశాఖ అధికారులు గుర్తించి తగు చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

నియోజకవర్గ స్థాయి క్రీడల్లో సత్తా చాటిన డీవీఎల్ స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: నియోజక వర్గస్థాయి క్రీడల్లో అండర్-14, అండర్-17 విభాగాలలో శృంగవరపుకోట మండలం, భవానీనగర్ గ్రామంలో గల డీవీఎల్ స్కూల్ విద్యార్థులు వివిధ విభాగాలలో తమ సత్తా చాటారు. శనివారం పాఠశాల ఆవరణలో క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ ఈనెల 17న జిందాల్ భారతీయ విద్యామందిర్ స్కూల్లో బాలికలకు, కొత్తవలస ప్రగతి ఎడ్యుకేషనల్ ఫిజికల్ కళా శాలలో బాలురకు క్రీడా పోటీలు నిర్వహించారని తెలిపారు. బాలికల అండర్ 14 విభాగంలో నికిత ఖో-ఖో, దీక్షిత త్రోబాల్, రాజేశ్వరి త్రోబాల్ పోటీల్లో ప్రతిభను చూపారు. ఇక అండర్ 17 డిస్క్ త్రో పోటీల్లో రాకేష్, షాట్ పుట్ లో ఉదయ్, అండర్-14 వంద మీటర్ల పరుగు పందెం, జావిలిన్ త్రో పోటీల్లో చరణ్, అండర్ 17- రెండు వందల మీటర్ల పరుగు పందెంలో రాకేష్ నియోజకవర్గ స్థాయిలో గెలుపొంది జిల్లా స్థాయి పోటీలకు అర్హత సంపాదించారని వెల్లడించారు. కాగా విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ ముత్యాలనాయుడు, మహిళా పీడీ నజ్మా సుల్తానా, క్రీడల్లో ప్రతిభను చూపిన విద్యార్థులను డీవీఎల్ యాజమాన్య బృందం డాక్టర్ కోలపర్తి వరలక్ష్మి, డీవీఎల్ స్కూల్ ప్రిన్సిపల్ కండిపల్లి రమేష్, ప్రిన్సిపల్ డాక్టర్ భార్గవ్ రామ్, అధ్యాపకులు అభినందించారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-రామభద్రపురం: ప్రభుత్వం అందజేసే పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే సంబంగి వెంకట చిన అప్పల నాయుడు అన్నారు. శనివారం తారాపురం గ్రామంలో గడపగడప కార్యక్రమంలో భాగంగా ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయి లేవని లబ్ధిదారులు నుఅడిగి తెలుసుకున్నారు. రైతు భరోసా, వైఎస్ఆర్ చేయూత, ఆరోగ్యశ్రీ జగనన్న తోడు, వైఎస్ఆర్ పింఛన్ కానుక వంటి పథకాలు గూర్చి ప్రజలకు వివరించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వమని గతంలో ఏ ప్రభుత్వం ఇన్ని పథకాల ప్రవేశ పెట్టలేదని మహిళలతో అన్నారు. పథకాలు రావాలంటే వైఎస్ఆర్ ప్రభుత్వం రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు వేణుగోపాల్ నాయుడు, మండల అధ్యక్షులు లక్ష్మణరావు, బ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ రాయలు, తాసిల్దార్ గణపతిరావు, ఎంపీడీవో రామమణి పలువురు వైఎస్ఆర్ నాయకులు పాల్గొన్నారు.

కుమరాం హైస్కూల్‌లో విజిలెన్సు తనిఖీలు

విశాలాంధ్ర-జామి: మండలంలోని కుమరాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విజిలెన్స్ అధికారులు శనివారం తనిఖీలు నిర్వహించారు. మధ్యాహ్న సమయంలో వచ్చి పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. స్టాక్ రిజిస్టార్‌ను, గోదాములో సరుకును తనిఖీ చేసారు. భోజనంను స్వయంగా రుచి చూసారు. అలాగే బియ్యం, గుడ్లు వంటి సరు కులను పరిశీలించి, నేరుగా విద్యార్థులతో మాట్లా డారు. భోజనం ఏవిదంగా ఉంటుందో వారిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో వివరాలను ఎంఇవో జె. జయశ్రీ వారికి వివరించారు.

చంద్రబాబు అవకాశవాద, నీచ రాజకీయాలు మానుకోవాలి

ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-కొత్తవలస: రాష్ట్ర ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో చేస్తున్న అవకాశ వాద, నీచ రాజకీయాలు మానుకోవాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు హితవుపలికారు. పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కర్నూలులో జరిపిన రోడ్డు షోలో, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, అధికారులు, ప్రజల పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ముక్త కంఠంతో ఖండిస్తున్నట్లు తెలిపారు. దత్తపుత్రుడు పవన్‌తో కలసి ఎన్నిరకాలుగా కుట్రలు, కుతంత్రాలు పన్నిన ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డిని ఏమి చేయలేరని అన్నారు. ప్రజలను తప్పు త్రోవ పట్టించి రెచ్చ గొట్టే వ్యాఖ్యలు చేయడం సరికాదని, నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే మంచిదని అన్నారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ప్రజల మధ్య చిచ్చురేపితే సహించబోమని హెచ్చరించారు. బాబు ఆలోచన సరళి వల్ల భవిష్యత్ లో టిడిపి భూస్థాపితం అయిపోవడం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమ సంఘ చైర్మన్ నెక్కల నాయుడు బాబు, మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి, జడ్.పి.టి.సి. నెక్కల శ్రీదేవి, కొత్తవలస, ఎల్.కోట ఎమ్.పి.పి.లు నీలంశెట్టి గోపమ్మ, దొగ్గ సత్యవంతుడు, వైస్. ఎమ్.పి.పి.లు మెలాస్త్రి సరస్వతి, కర్రి శ్రీనువాస రావు , ఎన్.ఎ.డి. కేప్ డైరెక్టర్ పద్మావతి, సర్పంచ్ లు, మచ్చ రామస్వామి, విరోతి కొండల రావు, అల్లం సత్యనారాయణ, మండల అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, లెంక భాస్కర్, కుమారి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏనుగుల సమస్యపై పరిష్కారం చూపిన చిన్నారి!

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కౌన్సిల్ ఆఫ్ టెక్నాలజీ నిర్వ హించిన 30వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ 2022 లో ఫోర్ట్ సిటీ పాఠశాలలో చదువుతున్న పిఎం జస్మిత ఏనుగులు పంట పొలాలను నాశనం చేయకుండా ఉండేందుకు జీవ రసాయనాలు ఉపయోగించి తయారుచేసిన పదార్థాన్ని పంట పొలాల దగ్గర స్ప్రే చేసిన ఎడల ఆ వాసనను ఏనుగులు గ్రహించే తద్వారా ఏనుగుల సమస్యను సులభంగా పరిష్కరించవచ్చునని తెలియజేసి జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానాన్ని సంపాదించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి పాఠశాల చైర్మన్ కెపిపి రాజు(శివ) విద్యార్థిని అభినందించారు .విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపాల్ గిరిజారాణి అక్కడ మీకు అడ్వైజర్ రోయినా ఖాన్, డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి

విశాలాంధ్ర-డెంకాడ: జాతీయ గ్రంథాలయ వార్షికోత్సవాలలో భాగంగా శనివారం డెంకాడ ప్రభుత్వ కళాశాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో గ్రంథాలయాల ప్రాధాన్యత స్వతంత్రంలో గ్రంథాలయ పాత్రను వక్తలు వివరించారు విద్యార్థులకు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని కోరారు ఈ సందర్భంగా ముందు రోజు కళాశాలలో నిర్వహించిన పోటీలలో గెలిచిన విజేతలకు బహుమతులను అందించారు . ఈ కార్యక్రమం లో కళాశాల లైబ్రరీ ఎం మోహన్ రావు , ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ ఎం హనుమంతరావు, ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

గృహనిర్మాణాలు వేగవంతం చేయాలి: కమిషనర్

విశాలాంధ్ర-నెల్లిమర్ల : గృహ నిర్మాణాలను లబ్ధిదారులు వేగవంతం చేయాలని కమిషనర్ పి.బాలాజీ ప్రసాద్ కోరారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి ఎంపీడీఓ కార్యాలయం వద్ద గల జగనన్న లేఅవుట్ లో ఇళ్ల నిర్మాణాలను ఆయన శనివారం పరిశీలించారు. పెండింగ్ బిల్లులు మూడు రోజులలో లబ్ధిదారుల ఖాతాల్లోకి జమవుతాయని చెప్పారు. కార్యక్రమంలో మెప్మా సిఎంఎం దన్నాన గోవింద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దిశ చట్టంపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-వేపాడ: మండల కేంద్రమైన వేపాడ శాఖ గ్రంథాలయంలో 55వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగాశాఖ గ్రంథాలయ లైబ్రేరియన్ సోమునాయుడు ఆధ్వర్యంలో వేపాడ గ్రామ సచివాలయ మహిళా పోలీసు వరలక్ష్మి పాల్గొని విద్యార్థినులకు దిశా చట్టంపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ వరలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల రక్షణకై అనేక చట్టాలను అమలు చేసిందని ఈ చట్టాలను మహిళలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శివప్రసాద్, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఇక ప్రతి శనివారం హౌసింగ్ డే

విశాలాంధ్ర-తెర్లాం: హౌసింగ్ డే సందర్భంగా శనివారం మండల స్పెషల్ ఆఫసర్ కె. రాజ్ కుమార్ (సి ఈ ఓ,జెడ్పీ) కుసుమురు మరియు తెర్లం హెడ్క్వాటర్ లేఅవుట్ సందర్శించి లబ్ది దారులు మరియు వాలంటీర్లు సచివాలయ సిబ్బందికి ఇళ్లను డిసెంబర్ 21 నాటికి ఇళ్ళ నిర్మాణం పూర్తిచేయవలసినదిగా ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ఎస్.రామకృష్ణ, ఎంఆర్ఓ డి.రాజేశ్వరరావు, ఈఓపిఆర్డి ఆర్.రాంబాబు, హౌసింగ్ ఏఈఎం వేంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం

రబీలో నీటి విడుదల జరగదు

జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

విశాలాంధ్ర-పార్వతీపురం/పార్వతీపురంటౌన్: జిల్లా వ్యవసాయ సలహామండలి సమావేశం శనివారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు మాట్లాడుతూ రైతులు గోనె సంచులు సమకూర్చుకొంటే ప్రభుత్వమే గోనె సంచుల ఖరీదు ఇస్తుందని తెలిపారు. గోనెసంచుల సమస్యను పరిష్కరించుటకు ఈ విషయంపై రైతులకు విస్తృతంగా తెలియజేయాల్నారు. గత సంవత్సరం రవాణా చార్జీలపై తుది నిర్ణయం జరిగిందని, మిల్లర్లకు సర్దుబాటు జరుగుతుందని తెలిపారు. జలవనరుల ప్రాజెక్టులలో మరమ్మతు నిర్మాణ పనులు చేపడుతున్న దృష్ట్యా ప్రోజెక్టుల పరిధిలో ఆయకట్టుకు నీరు విడుదల జరగదని తెలియజేసారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు వాకాడ నాగేశ్వర రావు మాట్లాడుతూ ఇ క్రాప్ నమోదు చేసుకున్న రైతులందరి నుండి ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. ఒరిస్సానుండి దాన్యం ఈ జిల్లా కు రాకుండా చర్యలుతీసుకోవాలని, రైతులు ఈ క్రాప్ మేరకు మాత్రమే ధాన్యం అమ్మాలని తెలి పారు. గోనె సంచులు ఇంకా కొన్ని రైతు భరోసా కేంద్రాలకు చేరలేదని వెంటనే అన్నీ రైతుభరోసా కేంద్రాలకు అందజేయాలన్నారు. ఎనబై శాతం పంట కోతకు సిద్దమయిందని, కోతలు మొదలవుతున్నాయని కొనుగోలు కేంద్రాలను ప్రారం భించాలని తెలిపారు. హమాలీలను, రవాణా చార్జీలు వెంటనే చెల్లించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ స్థానికంగానే మిల్స్ అనుసంధానం చేయాలని, అవసరం మేరకు శ్రీకాకుళం,విజయనగరం జిల్లాలకు పంపుటకు ప్రణాళిక సిద్దంకోవాలని తెలిపారు. క్రూరమృగాల సమస్య ను ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని, నివారణ చర్యలు తీసుకుం టున్నట్లు తెలిపారు. అడవి ఏనుగులు వల్ల నష్టపోయిన పంటలకు నిబంధనల ప్రకారం నష్టపరిహారం అందించుటకు ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. క్రూరమృగాల దాడిలో చనిపోయిన వ్యక్తులకు నష్టపరిహారంగా ఏడు లక్షల రూపాయలు పరిహారం చెల్లించుటకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. అడవి ఏనుగుల సమస్యను నివారించుటకు వాటిని తిరిగి అడవిలోనికి పంపించుటకు చర్యలు చేపట్టనున్నట్లు తెలియజేసారు. సంయుక్త కలెక్టర్ ఓ. ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో ఇరవై తొమ్మిది సార్టేక్స్‌మిల్స్ ఉన్నాయని తెలిపారు. పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్ మాట్లాడుతూ జిల్లాలో లక్షల గోనె సంచులు అందుబాటులో ఉన్నాయని, రైతుభరోసా కేంద్రాలకు గోనె సంచులు సరఫరా ప్రారంభమైనదని, 80 కేంద్రాల్లో 3.45 లక్షల గోనె సంచులు ఇవ్వడం జరిగిందన్నారు. 3.18 లక్షల మెట్రిక్ టన్నులు దిగుబడి రానుండగా 2లక్షల మెట్రిక్ టన్నులు లక్ష్యం నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లాలో 1.10 లక్షల మెట్రిక్ టన్నుల గిడ్డంగుల సౌకర్యం ఉందని తెలిపారు.మండలి సభ్యులు డా.డి.పారినాయుడు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో వచ్చిన దిగుబడిపై ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి ఏ. ఈశ్వర రావు, జిల్లా వ్యవసాయ వాణిజ్య, మార్కెటింగ్ అధికారి ఎల్.అశోక్ కుమార్, జిల్లా మత్స్య శాఖ అధికారి వేమూరి తిరుపతయ్య, వ్యవసాయ అధికారి రేఖ, తదితరులు పాల్గొన్నారు.

వేదసమాజం విద్యార్థులకు కెనరా బ్యాంకు వారి ఉపకారవేతనాలు

విశాలాంధ్ర-సాలూరు టౌన్: స్థానిక వేదసమాజం జిల్లా పరిషత్ సంస్కృత ఉన్నతపాఠశాలలో కెనరా బ్యాంకు వారి వ్యవస్థాపక దినో త్సవం సందర్భంగా విద్యార్థులకు రూ.22,500లను ఉపకారవేతనాలుగా అందించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానో పాధ్యాయులు వాలికల ప్రభాకరరావు మాట్లాడుతూ పిల్లల ప్రగతికి ఆర్ధికంగా తోడ్పడుతున్న బ్యాంకు వారికి కృతజతలు తెలిపారు. ముఖ్యాతిథిగా విచ్చేసిన బ్యాంకు సీనియర్ మేనేజరు తాడ్డి అశోక్ మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకోవాలని ,పేదరికం చదువుకు అడ్డంకి కాదని అన్నారు. ఈ కార్యక్రమ అనుసంధానకర్త, సంస్కృత పండితులు జె.బి.తిరుమలాచార్యులు సభను నిర్వహించగా 10,9,8 స్టూడెంట్సుకు 5వేలు చొప్పున 5, 6, 7విద్యార్థులకు 2500ల చొప్పున ఉపకారవేతనాలను బ్యాంకు మేనేజరుగారి ద్వారా అందజేశారు. జూనియర్ మేనేజర్లు బవిరెడ్డి ఉదయభాస్కర్,రెడ్డి అనిల్ కుమార్, ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బంది,అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ..

ఎస్సీ ఎస్టీ సెల్ డిఎస్పీగా మురళీధర్

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం మన్యం జిల్లా ఎస్సీ, ఎస్టీసెల్ డి.ఎస్పీ గా జి.మురళీదర్ శనివారం పదవీ భాధ్యతలు చేపట్టారు. ముందుగా ఎస్పీ విద్యాసాగర్ నాయుడును, అదనపుఎస్పీను మర్యాదపూర్వకంగా కలిశారు. పార్వతీపురం మన్యంజిల్లాలోశాంతి భద్రతల పరిరక్షణకు, అట్రాసిటీ కేసులు విచారణకు కృషి చేస్తానని ఆయన చెప్పారు.

పెదబోగిలి, బుడ్డిపేటలో ఆవాస్ యోజన

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని పెద బోగిలి, బుడ్డిపేట జగనన్నకాలనీలను ఆవాస్ యోజన కార్యక్రమంద్వారా మండలఅధికారుల బృందం సందర్శన చేసింది. వేగవంతంగా జగనన్న కాలనీల ఇళ్లని నిర్మాణాలు చేయాలని, ఇంకా ప్రారంభం చేయనివారు తక్షణమే ప్రారంభం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణ మహేష్ రెడ్డి, తహశీల్దార్ ఎన్వీరమణ,హౌసింగ్ ఏఈ జానకిరామ్, వెలుగు ఏపిఎం శ్రీరాములు, విద్యుత్ ఏఈ సోమేశ్వరరావు, వర్క్ ఇన్స్పెక్టర్ కృష్ణ వర్క్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,సిసి ఆనంద్, పెదభోగిల పంచాయతీసర్పంచ్ జొన్నాడ తేరేజమ్మ గరికయ్య ,బుడ్డిపేట వార్డుమెంబర్ శంకరాపు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

నల్ల వ్యవసాయ చట్టాలు రద్దు చేస్తూ రైతంగానికి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: వ్యవసాయ మూడు నల్ల చట్టాలను రద్దు చేస్తూ రైతాంగానికి మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అఖిల భారత రైతు- కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొత్స నర్సింగరావు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని రావికోన బట్టి వలస గిరిజన గ్రామంలో నాడు రైతాంగం విజయానికి గుర్తుగా అఖిల భారత రైతుకూలి సంఘం ఆధ్వర్యంలో ఫతే దివాస్ విజయోత్స వ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు నర్సింగరావు మాట్లాడుతూ సంవత్సరం పైగా ఢిల్లీలో రైతాంగం సాగించిన ఆందోళన ఫలితంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తెచ్చిన 3 వ్యవసాయ నల్ల చట్టాలను 2021 నవంబర్ 19న రద్దు చేసిందని రైతాంగానికి పలు హామీలను ఇవ్వడంతో నాడు రైతాంగం సాధించిన ఘన విజయం సాధించిందన్నారు. నాడు రైతాంగం సాధించిన విజయానికి గుర్తుగా నవంబర్ 19న దేశవ్యాప్తంగా " ఫతే దివస్ " (విజయోత్సవ దినం)గా జరిపి, నాడు మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సభలు, సమావేశాలు, ర్యాలీలు జరపాలని " సంయుక్త కిషాన్ మోర్చా 'ఎస్.కె.ఎం పిలుపు ఇచ్చిందన్నారు. గత సంవత్సరం 3 నల్ల చట్టాలను రద్దుచేస్తూ రైతాంగం యొక్క అన్ని సమస్యలు పరిష్కరిస్తామని ప్రధాని మోడీ ప్రకటించారని, కానీ తర్వాత వాటి ఊసే పట్టకుండా రైతాంగాన్ని మోసాగించారని విమర్శించారు. రైతాంగం పండించే పంటలకు ఎం.ఎస్. స్వామినాథన్ సిపార్సుల ప్రకారం మద్దతు ధర (ఎం.ఎస్.పి) ప్రకటించి వాటికి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు సభ్యులు పలువురు గిరిజనులు పాల్గొన్నారు.

జీవోలతో కార్మికుల శ్రమని దోచుకుంటారా ?

శానిటేషన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసి) జిల్లా కార్యదర్శి దుర్గారావు

విశాలాంధ్ర-బెలగాం: ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న బడుగు, బలహీన వర్గాలకు చెందిన కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులకు, సెక్యూరిటీ గార్డులకు, పెస్ట్ కంట్రోల్ వర్కర్లకు వేతనాలు పెంచుతున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం జీవోలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా కార్మికుల శ్రమను దోచుకుంటారా అని ఎపి మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి) పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి సింహాద్రి దుర్గారావు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న దశాలవారీ పోరాటాల్లో భాగంగా శనివారం ఉదయం పార్వతీపురం మన్యం జిల్లా కేంద్ర ఆసుపత్రి వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. జీవోల ప్రకారం జీతాలు చెలించకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అలజంగి కుమారమ్మ, సూపర్ వైజర్లు సుధీర్, బాలక్రిష్ణ, వర్కర్లు సావిత్రి, రమా, రూప, తవుడమ్మ, విజయమ్మ, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రంధాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - సాలూరు రూరల్: 55వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా పట్టణంలో గల శాఖ గ్రంధాలయ నిర్వహకులు రాధాదేవి ఆధ్వర్యంలో సాలూరు శాఖా గ్రంధాలయంలో శనివారం విద్యార్థులకు దిశా యాప్ గురించి మహిళా కానిస్టేబుల్ శ్రీదేవి అవగా హన కల్పించారు. అనంతరం వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, పాటలు, నృత్య, ఫ్యాన్సీ డ్రస్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ మల్లేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ మల్లేశ్వరరావు మాట్లాడుతూ గ్రంధాలయ నిర్వహణ,పుస్తక పఠనం వలన విద్యార్థులకు కలుగు లాభా లను వివరించారు. పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. వ్యాసరచన పోటీలో లయన్స్ క్లబ్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న బి.యశ్వంత్‌కు ప్రధమ బహుమతి, చిత్రలేఖనంలో బి.గోపాలకృష్ణ కు ప్రధమ బహుమతి,పాటల పోటీలలో జి.అమృతకు ప్రధమ బహుమతి లభించింది. కార్యక్రమంలో వేదసమాజం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభాకరరావు, ఉపాధ్యాయులు జె.బి.తిరుమలాచార్యులు తదితరులు పాల్గొన్నారు..

గ్రంథాలయ వారోత్సవాల్లో విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర-సీతానగరం: స్థానిక శాఖా గ్రంథాలయంలో 55వజాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా నిర్వహించిన వ్యాసరచనపోటీలో విజేతలకు శనివారం బహుమతులు అందజేశారు. గ్రంథాలయ నిర్వహకులు వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉపసర్పంచ్ అరవింద్, వార్డు సభ్యులు పిన్నింటి రామారావు, ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు. ఈనెల 20వరకు వారోత్సవాలు జరుగుతాయని తెలిపారు. వారం రోజులపాటు రకరకాల కార్యక్రమాలు నిర్వహించినట్లు శాఖాగ్రంథాలయ అధికారి వెంకటరమణ చెప్పారు. పుస్తకాల పరిచయం, పఠనం, ప్రదర్శనలు, విద్యార్థులకు వివిధపోటీలు నిర్వహించామని చెప్పారు.

విద్యార్థులు పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలి

డిప్యూటీ డీఈవో బ్రహ్మాజీరావు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: విద్యార్థులు పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని డిప్యూటీ డీఈవో పి.బ్రహ్మాజీరావు అన్నారు. శనివారం ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ వారోత్సవాలు భాగంగా స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో టి.శివకేశవరావు అధ్యక్షతన, ఉప విద్యాశాఖాధికారి బ్రహ్మాజీ ముఖ్య అతిథిగా, రాష్ట్ర గ్రంథాలయ ఉపాధ్యక్షులు డా.డి.పారినాయుడు ముఖ్యవక్తగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయుడు నిర్వహణలో కార్యక్రమం జరిగింది. అధ్యక్షోపన్యాసంలో గ్రంథాలయోద్యమ చరిత్ర, ప్రజాగ్రంథాలయాల ప్రస్తుత ఆవశ్యకత వివరించారు. పుస్తకపఠనావశకత తెలిపారు..పి బ్రహ్మాజీగారు విదార్థులు పున్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. డి.పారినాయుడు గిరిజన విద్యార్థుల ప్రతిభాపాటవాలు వివరించి ప్రోత్సహించారు. రెడ్‌క్రాస్ అధ్యక్షులు డాక్టర్ మంచు పల్లి శ్రీరాము లు బహుమతి ప్రదానం చేశారు. ప్రధానోపాధ్యాయులు రాయుడు విద్యార్థుల విద్యా కృషివి వరించారు. సంఘ కార్యదర్శి చొక్కాపు శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కళావతి

విశాలాంధ్ర-సీతంపేట: మండలం సోమగండి గండి పంచాయతీ, సచివాలయం పరిధిలో గల కిరప గ్రామంలో శనివారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కళావతి అక్కడ ఉన్నటువంటి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోదన ఏ విధంగా అందిస్తున్నారని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని అనంతరం ఉపాధ్యాయురాలు అవతారం ఎత్తారు. విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్ పై విద్యార్థులకు పలు పదాలు అడిగి తెలుసుకున్నారు, అనంతరం నాడు-నేడు కార్యక్రమం ద్వారా అన్ని పాఠశాలలో కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చుట్టుపక్కల ఉన్నటువంటి కాంగూడ, జన్నోడుగూడ, పెద్దగూడ గిరిజన గ్రామాల్లో పర్యటించి వారి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బిడ్డిక ఆదినారాయణ, జడ్పిటిసి ఎస్ లక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ మోహనరావు, ఎస్ సాయి, గోపాల్, చెంద్రశేఖర్ పాల్గొన్నారు.

స్వచ్ఛ పాలకొండగా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్సీ విక్రాంత్



విశాలాంధ్ర-పాలకొండ: పట్టణాన్ని స్వచ్ఛ పాలకొండగా తీర్చిదిద్దుదామని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ పేర్కొన్నారు. శనివారం స్థానిక నగర పంచాయతీలో నగర పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పంచాయతీ పరిధిలో 20 వార్డుల్లో పారిశుద్ధ్య నిర్వహణ చక్కగా తీర్చిదిద్దేందుకు సిబ్బంది పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నూరల్‌కమర్ మాట్లాడుతూ పట్టణాన్ని గ్రీన్ ఏపీ క్లీన్ పాలకొండగా తీర్చిదిద్దేందుకు మమేకమై అందరం పనిచేయాలని, కోరారు. సమావేశంలో చైర్‌పర్సన్ వై. రాధాకుమారి, కౌన్సిలర్‌లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర-భామిని: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు వారోత్సవాల్లో భాగంగా ఏపీ మోడల్ స్కూల్, స్థానిక శాఖ గ్రంథాలయంలో శనివారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. తరతరాల విజ్ఞాన సంపదను అందిం చేవి గ్రంథాలయాలని, విద్యార్థులు పుస్తక పఠనంపై ఆసక్తి పెంపొందించుకుని జ్ఞానాన్ని పెంచుకోవాలని ప్రిన్సిపాల్ రఘుపాత్రుని శివకుమార్ అన్నారు. ఆదర్శ పాఠశాల లైబ్రేరియన్ రొక్కం సునంద, వైస్‌ప్రిన్సిపాల్ జి. బాబురావు ఉపాధ్యా యులు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయాదికారిని సునీత తదితరులు పాల్గొన్నారు.

సామూహిక గృహ ప్రవేశాలకు అందరూ సిద్ధంగా ఉండాలి

– గడువులోగా జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయాలి
-బొద్దాం లే అవుట్ పరిశీలనలో, సమీక్షలో అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

విశాలాంధ్ర - రాజాం/ విజయనగరం: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జగనన్న కాలనీల్లో సామూహిక గృహ ప్రవేశాలకు అందరూ సిద్ధంగా ఉండాలని, సంబంధిత అన్ని ప్రక్రియకు పూర్తి చేసుకోవాలని కలెక్టర్ ఎ.సూర్యకుమారి సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 21న జరగనున్న సామూహిక గృహ ప్రవేశాల నేపథ్యంలో శనివారం ఆమె రాజాం నియోజకవర్గ అధికారులతో రాజాం జి.ఎం.ఆర్. ఐటీ కళాశాలలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షకు ముందు ఆమె రాజాం సమీపంలోని బొద్దాం వద్ద రెండున్నర ఎకరాల స్థలంలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీని సందర్శించి ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు.సామూహిక గృహ ప్రవేశాలకు సమయం ఎంతో లేనందున మిగిలిన పనులను యుద్ధ ప్రాతిపదికన చేయాలని సూచించారు. ఇంకా ఎక్కడైనా అపరిష్కృత పనులు ఉంటే త్వరితగతిన ముగించాలని చెప్పారు. అప్రోచ్ రోడ్లు, ఇతర మౌలిక వసతులను కల్పించాలని సూచించారు. జగనన్న కాలనీల్లో జరిగే పనులను అందరూ సీరియస్ గా తీసుకోవాలని, నిర్లిప్తత పనికి రాదని అధికారులను, ఇంజినీరింగ్ అసిస్టెంట్లును ఆమె హెచ్చరించారు. స్టేజ్ అప్డేషన్ కి సంబంధించి సున్నా పురోగతి ఉన్న చోట్ల సంబంధిత ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు మెమోలు జారీ చేయాలని జిల్లా స్థాయి అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

పొంతన లేని సమాధానాలు చెప్పిన వారిపై ఆగ్రహం

గృహ నిర్మాణాలకు సంబంధించి చేపడుతున్న పనుల గురించి వివరాలు అడగ్గా కొంతమంది అధికారులు, సిబ్బంది పొంతన లేని సమాధానాలు చెప్పారు. దీనిపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. మీరు చేసే పనిపై అవగాహన లేకపోతే ఎలా అని అసంతృప్తి వ్యక్తం చేశారు. పునరావృతం కాకుండా జాగ్రత్త పడాలని హెచ్చరించారు.

సేవలు మరింత విస్తృతం కావాలి

సచివాలయాల ద్వారా అందుతున్న సేవలు మరింత విస్తృతం కావాలని కలెక్టర్ సూర్యకుమారి పేర్కొ న్నారు. సమీక్ష సమావేశం లో భాగంగా సేవా పోర్టల్ ద్వారా అందుతున్న సేవలపై జిల్లా సచివాలయాల కో - ఆర్డినేటర్ అశోక్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. పనితీరు తక్కువగా ఉన్న మండల అధికారులను ఉద్దేశించి

కలెక్టర్ పలు సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సచివాలయాల ద్వారా సేవలను సంతృప్తికరంగా అందించాలని సూచించారు.

పరిశుభ్ర తాగునీరు అందించాలి

సమీక్షలో భాగంగా పంచాయతీ రాజ్, గ్రామీణ తాగునీటి సరఫరా విభాగంలో జరుగుతున్న పనులపై కలెక్టర్ ఆరా తీశారు. అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ భవనాలను నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే జె. జె.ఎం. లో భాగంగా ఇంటింటికీ సురక్షిత తాగునీరు అందించాలని, ట్యాంకుల నిర్వహణ సరిగ్గా ఉండేలా చూసుకోవాలని సూచించారు.సమావేశంలో చీపురుపల్లి ఆర్డీవో అప్పారావు, గృహ నిర్మాణ శాఖ పిడి రమణ మూర్తి, పంచాయతీ రాజ్ ఎస్.ఈ. గుప్తా, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ. ఉమా శంకర్, ప్రత్యేక అధికారులు, రాజాం, వంగర, సంతకవిటి, రేగిడి ఆముదాలవలస తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఇతర విభాగాల అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో సీఎం కప్ ఎంపిక పోటీలు

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి శనివారం పట్టణంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో రాష్ట్రస్థాయిలో జరిగే సీఎం కప్ క్రీడా పోటీలకు సంబంధించి నియోజకవర్గస్థాయిలో క్రీడాకారుల ఎంపికపోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను చీపురువల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు ఇప్పిలి వెంకటనర్సమ్మ, జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, వైసీపీ సీనియర్ నాయకులు ఇప్పిలి అనంతం, వైస్సార్సీపీ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు బెల్లాన వంశీకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ దన్నాన జనార్దన్, సర్పంచ్ మంగళగిరి సుధారాణి, పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జడ్పీటీసీ ఇప్పిలి వెంకటనరసమ్మ, వలిరెడ్డి శిరీష మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయెస్ జగన్మోహన్ రెడ్డి, క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రతిభా వంతులైన గ్రామీణ క్రీడాకారులకు సిఎం కప్ ఆటలు పోటీలు చక్కని అవకాశమని మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు ఈ పోటీలు ఎంతగానో దోహద పడతాయన్నారు. గ్రామ స్థాయిలోని క్రీడా కారులను గుర్తించి రాష్ట్ర స్థాయి క్రీడాకారులుగా ఎదిగేందుకు సీఎం కప్ దోహదపడుతుందని చెప్పారు క్రీడాకారులు తమ ప్రతిభను చాటి ఆటల పోటీలలో రాణించాలన్నారు చదువుతో పాటు క్రీడ లలో రాణించడం ద్వారా ఉద్యోగ అవకాశాలు మెరు గుపడతాయని చెప్పారు. విద్యార్థులకు ఆటలలో శిక్షణ ఇచ్చి క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్న వ్యాయామ ఉపాధ్యాయులను ఎంపీపీ, జడ్పీటీసీ అభినందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు కోరుకొండదాలయ్య, కోసిరెడ్డి రమణ, మంగళగిరి శ్రీనివాసరావు, వార్డ్ మెంబర్స్ కర్ణపు అది, మజ్జి శంకర్,సూరు దుర్గారావు,కిషోర్, హైస్కూల్ హెచ్ఎం, డీఎస్డీఓ పీడీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలు, నూనెగింజల సాగుపై గిరిజనులకు అవగాహన

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట మండలం, మూల బొడ్డవర పంచాయితీ శివారు మెట్టపాలెం గ్రామంలో గిరిజన రైతులకు చిరుధాన్యాలు, నూనె గింజల సాగుపై విజయనగరం ఏరువాక కేంద్ర సీనియర్ శాస్త్రవేత్త లక్ష్మణ్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో చిరుదాన్యాలు పండించడం వల్ల కలిగే లాభాలు, వరి పంటకు సోకే తెగుళ్ళు, నివారణ, నూనె పంటల సాగు, నువ్వులు, ప్రొద్దు తిరుగుడు, శనగ వంటి పంటల సాగు గురించి వివరించారు. అదే విధంగా జీడి తోటల యజమాన్య పద్ధతులు, చీడపీడల నివారణ, ఎరువుల యాజమాన్యం గురించి అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో సీనియర్ శాస్త్రవేత్త సమన్వయకర్త డాక్టర్ కె.లక్ష్మణ్ (ఏరువాక కేంద్రం, విజయనగరం), డాక్టర్ కె.విశ్వేశ్వరరావు రావు, డాక్టర్ ఎం.స్వాతి, శాస్త్రవేత్తలు, సర్పంచ్ దేవాపురపు మీనా, గ్రామపెద్దలు డి.శ్రీరాములు, గ్రామఉద్యాన సహాయకులు పతివాడ యమున, గ్రామ వాలంటర్స్, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గోన్నారు. అనంతరం శిక్షణలో పాల్గొన్న రైతులకు ప్రోత్సాహకంగా వ్యవసాయానికి ఉపయోగపడే చిన్న చిన్న వ్యవసాయ ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేసారు.

గురజాడ అవార్డ్ చాగంటి కివ్వడం గురజాడకు అవమానం : ఐద్వా



విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : ఆధునిక మహిళ చరిత్ర తిరగ రాస్తున్నది అని చెప్పారు గురజాడ అప్పారావు అంతే కాదు మనుషులు చేసిన దేవుళ్ళు లారా మీ పేరేమిటి అని ప్రశ్నించి న గురజాడ భావజాలానికి పూర్తి భిన్నంగా మతాన్ని మూఢనమ్మకాలను ప్రవచ నాల్ని బోధిస్తున్న ఒక మూడ వ్యక్తి కీ అభ్యుదయ భావాలు కలిగిన గురజాడ అప్పారావు అవార్డ్ చాగంటి కోటేశ్వరరావు కి ఇవ్వడం గురజాడ కి విజయ నగరానికి తీవ్రఅపచారం , అవమానమని ఐద్వా జిల్లా కార్యదర్శి పాలూరి రమణమ్మ తీవ్రంగా ఖండిస్తున్నాం అని చెప్పారు. గతంలో గరికి పాటికి ఇవ్వడం.. ఇప్పుడు చాగంటి కోటేశ్వరరావు కి ఇవ్వడం తగదని గురజాడ సాంస్కృతిక సమాఖ్య ఇలా కావాలనే గురజాడ స్ఫూర్తి నిదెబ్బ తీసే చర్యలుకి పూను కోవడం సరై న చర్య కాదన్నారు.. స్త్రీల ను కించ పరిచే విధంగా గరికి పాటి,చాగంటి మాట్లాడడం మనకళ్ళ ముందే కనపడుతున్నదన్న వాస్తవం గ్రహించి. తక్షణం అవార్డ్ గ్రహీత నిమార్చు కోవాలని కొరారు.లేక పొతే సాహితీ మిత్రులు,సంఘాలు తో కలిసి పోరాడుతామని హెచ్చిరించారు.

అరాచకాలతో అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నం

విశాలాంధ్ర-గజపతినగరం : అరాచకాలతో అధికారంలోకి వచ్చేందుకు తెలుగుదేశం పార్టీ ప్రయత్నిస్తుందని శాసనసభ్యులు అప్పల నరసయ్య ఆరాపించారు. శనివారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి కటౌట్ కాల్చివేశారని రాష్ట్రంలో అరాచకాలు సృష్టించే అధికారంలోకి వచ్చేందుకు తెలుగుదేశం పార్టీ ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు చేస్తున్న కారణంగా టీడీపీ 2024లో ఒక్క సీటు కూడా గెలవలేదని సరి కదా డిపాజిట్లు కూడా దక్కవని అని అన్నారు అధికారం ప్రజాభిమానం కోల్పోయిన చంద్రబాబు నాయుడు జగన్మోహన్ రెడ్డి పై వ్యక్తిగత ఆరోపణలకు దిగడం పట్ల తీవ్రంగా ఖండించారు. అమరావతి రాజధాని అయితే చంద్రబాబు తో పాటు ఆయన సామాజిక వర్గం చెందిన వారు మాత్రమే అభివృద్ధి చెందుతారని అన్నారు చంద్రబాబుకు మతిభ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు కార్యక్రమంలో జడ్పిటిసి గార తౌడు వైసిపి నాయకులు బెల్లాన త్రినాధ రావు, కరణం ఆదినారాయణ, మండల సురేష్, సామంతుల పైడిరాజు, తదితరులు పాల్గొన్నారు

జగన్ పాలనలో ప్రజలు అనందంగా ఉన్నారు : ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర-జామి: రాష్ట్రంలో ప్రజలు జగన్ మోహనరెడ్డి పాలనలో ఎంతో ఆనందంగా ఉన్నారని ఎస్కోట ఎమ్మెల్యే కడుబండిశ్రీనివాసరావు అన్నారు. 120వరోజు గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జామిలోని సచివాలయం-1 పరిదిలో శనివారం సాయంత్రం నిర్వహించారు. స్థానిక కొత్తలవారి కోవెల, దాసరి వీధి, పడాల వీధి, తదితర ప్రాంతాలలో ఆయన ఇంటింటికి పర్యటించారు. ప్రతీ ఇంట్లో అందుతున్న సంక్షేమ పథకాలను వివరించి, జగన్ చేస్తున్న అభివృద్ధిని గుర్తించాలని కోరారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇటువంటి సంక్షేమ పథకాలు అమలు కాలేదని గుర్తు చేసారు. ప్రతీ ఇంటిలో మహిళలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. జగన్ పాలనలో తమకు ఆర్థిక భరోసా కలిగిందని పలువురు మహిళలు ఎమ్మెల్యేవద్ద ఎంతో ఆనందంగా తెలియజేసారు. ఈపర్యటనలో ఎమ్మెల్యే వెంట జెడ్పిటిసి గొర్లె సరయు, వైస్ ఎంపిపి గేదెల వెంకటరావు, మండల పార్టీ కన్వీనర్ గొర్లె రవికుమార్, గ్రామ సర్పంచ్ చిప్పాడ లక్ష్మి, వైసీపీ నేతలు అల్లు సత్యాజీ, అల్లు పద్మ, దేవాంగ సంఘ అధ్యక్షుడు ఆంధ్ర గోపాలకృష్ణ, పంచాయతీ ఇవో ఎం.శ్రీదేవి, సచివాలయాల సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా బడ్జెట్ ఆమోదం



విశాలాంధ్ర-గుర్ల: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పొట్నూరు ప్రమీల అధ్యక్షతన మండల బడ్జెట్ సమావేశం నిర్వహించారు ఎంపిపి ప్రవేశపెట్టిన మండల బడ్జెట్ ను ఎంపీటీసీ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు ఈ సమావేశంలో జెడ్పీటీసీ అప్పల నాయుడు, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె వి సూర్యనారాయణ రాజు, పొట్నూరు సన్యాసి నాయుడు, వైస్ ఎంపీపీ తిరుపతి రావు, ఎంపీడీవో కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి పరీక్షల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఇటీవల జిల్లా స్థాయిలో నిర్వహించిన చెకుముకి సైన్స్ చిల్డ్రన్ పరీక్షల్లో అత్యుత్తమ శ్రేణి ప్రతిభ కనబరిచి పట్టణంలో రింగ్ రోడ్డు వద్ద ఉన్న శ్రీ చైతన్య విద్యార్థులు ప్రథమ శ్రేణి సాధించినట్లు పాఠశాల ప్రాంతీయ పర్యవేక్షకులు శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం పోటీ పరీక్షల్లో తమ విద్యార్థులను అన్ని రంగాల్లో ముందంజలో నిలిపే విధంగా ప్రయత్నం చేస్తున్నామన్నారు పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీధర్ బాబు మాట్లాడుతూ చికుముకి సంస్థ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన పరీక్షల్లో పాఠశాల విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించడం ఎంతో అభినందనీయమన్నారు. ఇటువంటి పోటీ పరీక్షల్లో రానున్న కాలంలో మరెన్నో మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో డీన్ లు సాయి కిషోర్ సత్యనారాయణ అప్పలనాయుడు వైస్ ప్రిన్సిపాల్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల్లో రక్త హీనత లేకుండా జాగ్రత్త వహించాలి

అధికారులతో జరిగిన సమీక్షలో కలెక్టర్ సూర్యకుమారి

విశాలాంధ్ర రాజాం : గర్భిణుల్లో, చిన్నారుల్లో రక్త హీనత లేకుండా జాగ్రత్త వహించాలని, తగిన చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య, శిశు సంక్షేమ శాఖ అధికారులను కలెక్టర్ సూర్యకుమారి ఆదేశించారు. ప్రత్యేక పర్యటన నిమిత్తం శనివారం రాజాం విచ్చేసిన ఆమె సంబంధిత అధికారులతో నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంపై ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించాలని, సేవలు అందించాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం ప్రతి పి.హెచ్.సి. పరిధిలో ఉండే గ్రామాల్లో వైద్యులు పర్యటించాలని చెప్పారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో వ్యవహరిస్తూ ప్రజలకు మెరుగైన సేవలందించాలని ఆదేశించారు. సరైన విధానంలో రక్త నమూనాలు సేకరించి

పరీక్షలు చేయించాలని, వివరాలను సక్రమంగా నమోదు చేయాలని చెప్పారు. అలాగే కొత్తగా వివాహం అయిన మహిళలను పిలిచి ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించాలని, భవిష్యత్తు సమస్యలను, తీసుకోవాల్సిన చర్యలను వివరించాలని చెప్పారు. సమావేశంలో డి.ఎంహెచ్.వో. ఎస్.వి. రమణకుమారి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పి.డి. శాంత కుమారి, వైద్యులు, ఐసీడీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు చెప్పడమే గానీ... పరిష్కారమేది?

విశాలాంధ్ర-రామభద్రపురం: సర్వసభ్య సమావేశంలో సమస్యలు చెప్పమంటున్నారు కానీ వాటిని పరిష్కారం చేయడంలో ప్రజాప్రతినిధులు అధికారులు విఫలమవుతున్నారనితెలుగుదేశం పార్టీకి చెందిన మావిడివలస ఎంపీటీసీ మడక తిరుపతినాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీపీ లక్ష్మణరావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముందుగా ఎంపీపీ మాట్లాడారు ప్రజా సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎంపీపీ సర్పంచులను ఎంపీటీసీలను ఉద్దేశించి మాట్లాడారు. అలాగే ఈ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉంటే సర్వసభ్య సమావేశంలో చర్చిస్తే వాటిని పరిష్కారం చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. రొంపిల్లి ఎంపీటీసీ బవిరెడ్డి శంకర్రావు మాట్లాడుతూ గ్రామాలలో ప్రజాప్రతినిలుగా తిరగడానికి చాలా సిగ్గుపడుతున్నామని, అభివృద్ధి చేయడానికి ప్రభుత్వము నిధులు మంజూరు చేయడం లేదని ఎమ్మెల్యేకు ప్రశ్నించారు.

ఆశా వర్కర్లు గ్రామంలో ఉన్నప్పటికీ గ్రామాలలో తిరిగి రోగుల యొక్క సమస్యలను అడగడం లేదని ఇలా వచ్చి అలా వెళ్తున్నారని అన్నారు. 104 వాహనాలు ఎప్పుడు వస్తున్నాయో ఎప్పుడు వెళ్తున్నాయో ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వకపోవడం సమంజసం కాదు అని అన్నారు. తారాపురం ఎంపీటీసీ సునీత మాట్లాడుతూ గ్రామంలో వీధిలైట్లు రాత్రి పగలు తేడా లేకుండా వెలుగుతున్నాయని వాటిని సరిచేయాలని కోరారు. మామిడి వలస ఎమ్ పి టి సి మడక తిరుపతి, నాయుడు మాట్లాడుతూ సమస్యలు చెప్పమంటున్నారు వాటిని అధికారులు పరిష్కారం చేయడం లేదని అలాంటప్పుడు ప్రజాప్రతినిధులను సమస్యలు ఎందుకు అడుగుతారని ఎమ్మెల్యే నీ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలోతాసిల్దార్ గణపతి రావు. ఎంపీడీవో రమామని జడ్పిటిసి సరస్వతి సర్పంచులు ఎంపీటీసీలు, పలు శాఖ అధికారులు పాల్గొన్నారు.

లెండిలో ఘనంగా ఫ్రెషర్స్ డే

విశాలాంధ్ర-డెంకాడ :జొన్నాడ లోని లెండి ఇంజినీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ను ఆహ్వానించే సంప్రదాయంలో భాగంగా, ఈరోజు కళాశాల ఆవరణలో ఆనందోత్సాహాల మధ్య స్వాగత కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలలో అతిథులు పాల్గొన్నారు. వెంకట చలపతి హెచ్ ఆర్ డైరెక్టర్, మాట్లాడుతూ, ఐటి రంగం ఎల్లప్పుడూ అవకాశాల సమూహానికి పెద్ద పీట అని, దీని కోసం విద్యార్థులు సిద్ధంగా ఉండాలని అన్నారు. సిఎస్ఎస్ఇ , సిఎస్ ఐటి విభాగాల్లో అతిథిగా వచ్చిన అమెజాన్ హెచ్ఆర్ మేనేజర్ శ్రీకాంత్ సింహాద్రి మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యలో స్పష్టత మరియు సృజనాత్మకత జీవితంలో మరింత పైస్థాయికి తీసుకువెళుతుందని అభిప్రాయం పడ్డారు. పెన్నాంట్ టెక్నాలజీస్ హెచ్ఆర్ డైరెక్టర్ రవివర్మ దాట్ల మెకానికల్ విభాగంలో అతిథిగా పాల్గొని మెకానికల్ ఇంజనీర్లకు అన్ని రంగాల్లో అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని చెప్పారు. ఎం కోర్ టెక్నాలజీస్ డైరెక్టర్ సాయి శ్రీనివాస్ అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ లో ప్రత్యామ్నాయ ఇంధన వనరులైన ఇ-వెహికల్స్, సోలార్ మరియు విండ్ పవర్ మొదలైన వాటిలో చాలా పెద్ద అవకాశాలను తెరవబోతోందని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.వి.రామారెడ్డి మాట్లాడుతూ ఇంజనీర్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కళాశాల చైర్మన్ పి.మధు సూదనరావు, వైస్ చైర్మన్ పి.శ్రీనివాసరావు, సెక్రటరీ కరస్పాండెంట్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ కళాశాలలో చేరిన కొత్త విద్యార్థులను స్వాగతించే కార్యక్రమం మంచి సంప్రదాయమని, అందుకు కృషి చేసిన సీనియర్ విద్యార్థులను అభినందించారు. తదనంతరం, సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తి, మహిళా విముక్తి మరియు ఆనందాన్ని ప్రతిబింబించేలా కొనసాగాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ హరిబాబు తమ్మినేని, డాక్టర్ ఎ.వి. పరాంకుశం, ప్లేస్మెంట్ డీన్ జి.ప్రకాష్బాబు, అన్ని విభాగాల అధిపతులు డాక్టర్ రామారావు డాక్టర్ సుబ్బరామయ్య, డాక్టర్ రాజేంద్ర, డాక్టర్ ఎం రాజన్బాబు, డాక్టర్ పీడీ శైలజ, జి.సతీష్ కంప్యూటర్ సైన్స్, కంప్యూటర్ సైన్స్ సిస్టమ్స్ ఇంజినీరింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాలు వేర్వేరుగా కార్యక్రమాన్ని నిర్వహించగా, కళాశాల పూర్వ విద్యార్థులు బాల మణికంఠ సాంకేతిక విశ్లేషకులు ఇన్ఫోసిస్, క్వాలిటెస్ట్ లో ఇంజినీర్లు గా పనిచేస్తున్న బి. నీహారిక, ఎం. గీత కె.భరద్వాజ్, సీనియర్ డేటా ఇంజనీర్, నందీప్, కె. శంకరరావు, గణేష్లు తమ అనుభవాలను వివరిస్తూ విద్యార్థులకు సూచించారు.

అక్రమంగా నిర్మించిన చర్చిని తక్షణం కూల్చేయండి ...

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోట పట్టణ శివారున హిందూ పవిత్ర పుణ్యక్షేత్రంగా, పుణ్యగిరి కొండపైన దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీఉమాకోటి లింగేశ్వర స్వామి ఆలయ సమీపంలో గిరిజనులను మభ్యపెట్టి ఒక పాస్టర్ అక్రమంగా నిర్మించిన చర్చిని వెంటనే అధికారులు కూల్చేయటంతో పాటు అతన్ని చట్ట ప్రకారం శిక్షించాలని సినీనటి, శ్రీఆదిభట్ల కళాపీఠం, రాష్ట్రీయ హిందూ జేఏసీ జాతీయ మహిళా అధ్యక్షురాలు కరాటే కల్యాణి డిమాండ్ చేశారు. అక్రమంగా నిర్మించిన చర్చిని పడగొట్టాలని, పాస్టర్ ని శిక్షించాలని కోరుతూ ఎస్.కోట దేవి జంక్షన్ నుండి 'చలో పుణ్యగిరి' కార్యక్రమాన్ని పలు హైందవ సంఘాలతో కలిసి కరాటే కల్యాణి శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుణ్యగిరి ప్రాంతంలో అసాంఘిక కార్యక్రమాలకు, నేరాలకు పాల్పడుతూ, హైందవ సమాజం అత్యంత పవిత్రంగా భావించే పుణ్యగిరి ఉమా కోటిలింగేశ్వర స్వామి సన్నిధానానికి సమీపంగా చర్చిని నిర్మించడం.. అన్యమత ప్రచారాలు చేయడం, క్రైస్తవ కరపత్రాలు పంచడం లాంటి దుశ్చర్యలకు పాల్పడటాన్ని తప్పుబట్టారు. శ్రీ ఉమాకోటిలింగేశ్వరస్వామి సన్నిధానానికి పోయే మెట్ల మార్గాన్ని వాడడం లాంటి కార్యక్రమాలు పాస్టర్ చేస్తున్నాడని ఆరోపించారు. ఇలాంటి ఆకృత్యాలకు పాల్పడుతున్న పాస్టర్ ను ఉపేక్షించ కూడదని, చర్చిని తాత్కాలికంగా సీల్ చేయ డం వల్ల ఉపయోగం ఉండదని స్పష్టం చేశారు. నిర్మాణ దశలోనే తప్పు చేశాను.. అక్రమంగా నిర్మించిన చర్చిని తొలగిస్తానని స్వదస్తూరి తో హామీ పత్రాన్ని ఫారెస్ట్ అధికారులకు రాసి ఇచ్చిన ఈ పాస్టర్, చర్చి నిర్మాణం పూర్తి చేసి అందులో కార్యక్రమాలు ప్రారంభించాడని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి నేరస్తుడి నిర్మించిన చర్చికి సీల్ వేయడంతో ఏమాత్రం ఉపయోగం ఉండదని వెల్లడించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు అటవీ ప్రాంతంలో అక్రమంగా దురాక్రమణ చేసి హిందూ పవిత్ర పుణ్యక్షేత్రానికి అత్యంత సమీపంగా .. పవిత్ర పుణ్యక్షేత్రం మీదుగా అన్యమిత ప్రచారం చేస్తూ కరపత్రాలు పంచుతూ, హైందవ మతాన్ని దూషిస్తూ తిరుగుతున్న ఈ పాస్టర్ తో పాటు, అతని సహచర పాస్టర్లు మతవిద్వేషాల వ్యాప్తికి ప్రయత్నిస్తున్న వీరిని చట్ట ప్రకారం శిక్షించి అక్రమంగా నిర్మించిన చర్చిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. కల్యాణి వెంట రాష్ట్రీయ శివాజీ సేన రాష్ట్ర అధ్యక్షుడు టి.శ్రీనివాసాచారి, రాష్ట్ర కార్యదర్శి పగడాల వేణుగోపాల్, ధర్మవీర్ అధ్యక్షుడు విజయతపస్వి, శ్రీరామ రాజ్యం రాష్ట్ర అధ్యక్షుడు ఎ. రాముడు ఉన్నారు.

కార్పొరేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు: వైస్ ఎంపీపీ



విశాలాంధ్ర-నెల్లిమర్ల: నాడు-నేడు ద్వారా కార్పొరేట్ ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు తయారవుతున్నాయని వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ అన్నారు. నెల్లిమర్ల మండలం కొండగుంపాం ఉన్నత పాఠశాలలో నాడు-నేడు పనులను సర్పంచి పతివాడ అప్పన్నతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చారని చెప్పారు. ప్రతి పేదవాడు ఉన్నత చదువులను చదవాలని వైసిపి ప్రభుత్వం సంకల్పమన్నారు. కార్యక్రమంలో హెచ్ ఎం విజయలక్ష్మి, నాయకులు రెడ్డి సన్యాసినాయుడు ఉన్నారు.

పనుకువలస పోలింగ్ స్టేషన్ ను తహశీల్దార్ పరిశీలన



విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో శనివారం తాసిల్దార్ డి.రాజేష్ "స్పెషల్ క్యాంపెయిన్ డేస్" లో భాగంగా తెర్లాం మండలంలోని పనుకువలస పోలింగ్ స్టేషన్ 247 ను పరిశీలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ బూత్ స్థాయి అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఓటు హక్కు పై అవగాహన కల్పించి ఓటు హక్కు నమోదు చేయవలసిందిగా సూచనలు జారీ చేసియున్నారు.అదే విధంగా మరణించిన ఓటర్లను ఫారం 7 ద్వారా ఓటర్ల జాబితా నుంచి తొలగించాలని సూచనలు జారీ చేసారు. మరియు ఓటర్ కార్డు కు ఆధార్ అనుసంధానం లో భాగంగా ఇంకా ఎవరైనా నమోదు కానీ వారి యొక్క వివరాలను గుర్తించి ఆధార్ అనుసంధానం శత శాతం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకివాలని సూచనలు జారీ చేసారు.ఈ ప్రక్రియలో బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

నిరుపేదలకు దుప్పట్లు , రగ్గులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శంబంగి



విశాలాంధ్ర -బొబ్బిలి: పురపాలక సంఘం ఐటిఐ కాలనీ సమీపంలో గల మాదర్సా సిరాజుల్ ఉలుమ్ (ఉర్దూ పాఠశాల)లో ఆల్ ఇండియా పాయమ్-ఇ-ఇన్సానియాత్ ఫోరమ్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు దగ్గలు పంపిణీ కార్యక్రమం ఏర్పాటుచేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పాల్గొని నిరుపేదలకు దుప్పట్లు రగ్గులు పంపిణీ చేశారు.అదేవిధంగా ఉర్దూ పాఠశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనుషులంతా ఒక్కటే కులమతాలు బేధాలు లేకుండా ప్రతి ఒక్కరు కలిసిమెలిసి సోదర సమానులుగా సమాజంలో మెలగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావువెంకట మురళీకృష్ణారావు, మండల పార్టీ అధ్యక్షులు శంబంగి వేణుగోపాల నాయుడు, వార్డు కౌన్సిలర్ తెంటు పార్వతి, రోటరీ క్లబ్ అధ్యక్షులు జె.సి.రాజు, కోఆప్షన్ సభ్యులు రియాజ్ ఖాన్, మహమ్మద్ సాబీర్ సాహెబ్, సయ్యద్ హాజిఫిర సాహెబ్, మహమ్మద్ రఫీ సాహెబ్,వైసీపీ నాయకులు వాడపల్లి రజిని,ఉత్తరావల్లి ధనంజయ నాయుడు పాల్గొన్నారు.

ఎస్.కోట శాఖా గ్రంథాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: జాతీయ గ్రంథాలయ 55వ వారోత్సవాల్లో భాగంగా ఎస్.కోట శాఖ గ్రంథాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు వాసవి క్లబ్ వనిత సభ్యులు వి.సుశీల ముఖ్య అతిథిగా పాల్గొని సమాజంలో మహిళల పాత్ర, దిశ చట్టంపై అవగాహన కల్పించారు. ముందుగా ఇందిరా గాంధీ, మధర్ థెరిస్సా చిత్ర పటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి లక్ష్మి, పలువురు మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర-చీపురుపల్లి: జి.అగ్రహారం ప్రాథమిక పాఠశాల ఆవరణలో ప్రజా గ్రంథాలయం, ఆశయ నంస్థ ఆశయ రూరల్ లైబ్రరీ వారి ఆధ్వర్యంలో 55 జాతీయ గ్రంథాలయం వారోత్సవాలు భాగంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేసారు. ఈ.కార్యక్రమంలో ఆశయ సంస్థ అధ్యక్షులు రెడ్డి రమణ మాట్లాడుతూ చిన్నతనంలోనే పిల్లల్లో పుస్తక పఠన అల వాటును పెంపొందించేలా తల్లిదండ్రులు చూడాలని సూచించారు. ఎన్ని పుస్తకాలు చదివితే అంత విజ్ఞానాన్ని పెంపొందించు కోవచ్చు నన్నారు. పుస్తకపఠన అలవాటును ప్రోత్సహించే ఉద్దేశంతో విద్యార్థులకు పుస్తకాలు ఉచితంగా అందజేస్తామని, పుస్తక పఠనం ద్వారా ఇతర ప్రాంతాల సంస్కృతి, చరిత్రను తెలుసుకునే వీలుకలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అచ్చెన్నాయుడు, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

నాడు -నేడు పనులకు భూమి పూజ

విశాలాంధ్ర-గుర్ల: మండలంలో పల్లిగండ్రెడు, బూర్లిపేట గ్రామాల్లో నాడు నేడు పనులకు శనివారం ఎంపీపీ పొట్నూరు ప్రమీల రూ.25 లక్షలతో స్కూల్ బిల్డింగులకు, అంగన్వాడి కేంద్రానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ విద్యకు వేలాది కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుందని పేర్కొన్నారు గత ప్రభుత్వంలో ఇలాంటి పరిస్థితి లేదన్నారు కార్యక్రమంలో వైసిపి నాయకులు పొట్నూరు సన్యాసి నాయుడు, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె వి సూర్యనారాయణ రాజు, జెడ్పీటీసీ అప్పల రాజు, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు మధు, ఎంపీటీసీ సభ్యులు బి. జోగి నాయుడు, సర్పంచ్ శంకరయ్య గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఝాన్సీ లక్ష్మిబాయ్ జయంతి

విశాలాంధ్ర-డెంకాడ: ఝాన్సీ లక్ష్మిబాయ్ జయంతి సందర్భంగా శనివారం డెంకాడ లో జూనియర్ కళాశాల లో వీర మహిళా విభాగం తరుపున ఝాన్సీ లక్ష్మీబాయి ఫోటో కు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియచెస్తు ఝాన్సీ వీర మహిళా విభాగం స్థాపించి ఒక్కొ మహిళా ఒక్కొ దుర్గ మాత గా ప్రస్తుత పరిస్థితుల్లో పోరాడాలని తెలియచేస్తు అలాగే మహిళా చట్టాలపై ప్రస్తుత సమాజ పరిస్తుతలపై అవగాహన ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం ఉత్తరాంధ్ర జనసేన పార్టీమహిళా కోర్డినేటర్,తుమ్మి లక్ష్మిరాజ్ అధ్వర్యంలో జరిగింది.

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని నెల్లిమర్ల నగరపంచాయతీ వైసిపి అధ్యక్షులు చిక్కాల సాంబశివరావు అన్నారు. నెల్లిమర్ల శాఖా గ్రంథాలయంలో శనివారం నిర్వహించిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని చెప్పారు. గ్రంథాలయాల ద్వారా ఎంతో మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని చెప్పారు. కార్యక్రమంలో ఎంఇఓ అంబళ్ల కృష్ణారావు, లైబ్రేరియన్, నాయకులు బంగారు శంకరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

దత్తిరాజేరు కేజీబీవీ ని సందర్శించిన గర్ల్స్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్



విశాలాంధ్ర-దత్తరాజేరు: మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ పాఠశాలను గర్ల్స్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ శనివారం సందర్శించి పలువురు విద్యార్థులను విద్య, వసతి సౌకర్యాలు గురించి ఆరా తీశారు. అదే పాఠశాలలో చదువుతున్న ఏ జ్యోతి. 9వ తరగతి, కే లావణ్య, 7వ తరగతి వారిని ఆరా తీయగా ఉపాధ్యాయులు సరిగ్గా పాఠాలు బోధించడం లేదని, పిల్లలతో బాత్రూలు కలిగించడం, సరైన భోజనం కూడా పెట్టడం లేదని వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ప్రిన్సిపాల్ శివ పద్మను వివరణ కోరగా మంచి విద్యాబోధన అందించడం జరుగుతుందని అన్నారు విద్యార్థులు చెప్పిన అవాస్తమని అన్నారు.

చైన్ స్నాచర్ అరెస్ట్



విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్ : మండలంలో రూరల్ పీఎస్ పరిధిలో సారిక గ్రామ సమీపంలో ఓ అపార్టుమెంటులో నివాసం ఉంటున్న శ్రీరంగం సత్యనారాయణ మూర్తి ఈ 17న ఇంట్లోకి చొరబడి సత్యనారాయణ మూర్తి మెడలో 4 తులాల బంగారు చైను దొంగలించిన నిందితుడు చేబ్రోలు మణి కంఠను అరెస్టు చేసినట్లు రూరల్ సీఐ టీవీ తిరుపతిరావు శనివారం తెలిపారు. నిందితుడి వద్ద నుంచి చోరీ సత్యం స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

సత్తా చాటిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు.

జిల్లాస్థాయి క్రీడాపోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-వేపాడ: నియోజకవర్గంలోని కొత్తవలస మండలం ప్రగతి విద్యానంస్థల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న నియోజ కవర్గ స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలలో మండలంలోని బక్క నాయుడు పేట ఆదర్శ పాఠశాల విద్యార్థులు తమ సత్తా చాటి జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వరరావు తెలిపారు.కొత్తవలస మండలంలోని ప్రగతి విద్య సంస్థల క్రీడా మైదానంలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(సీఎం కప్)లో భాగంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి క్రీడలలో 14,17 విభాగాలలో ప్రతిభ కనబరిచి ఎంపికైనట్లు తెలిపారు. కబడ్డీ అండర్ 17 విభాగంలో ఏ.శ్రీనివాసరావు,బి.సాయి చరన్, ఎం.ప్రకాష్, అండర్ 14 విభాగంలో 100 మీటర్ల పరుగులపోటీలలో జే.సాయి తరుణ్,అండర్ 17, లాంగ్ జంప్,ఐ జంపులలో ఎం.ప్రకాషులు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు.

కింగువ లో గర్భిణీలకు పోషకాహారం పంపిణీ

విశాలాంధ్ర-గజపతినగరం : మండలంలోని కింగువ గ్రామంలో గల అంగన్వాడి కేంద్రంలో శనివారం గర్భిణీలకు పోషకాహారాన్ని ఆ గ్రామ వైసిపి యువజన నాయకులు లంక గణేష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ లు పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన బిడ్డలను జన్మిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త మిత్తి రెడ్డి జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఉపాధ్యాయుల కు సర్వీసు రూల్స్ వర్తింపు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: మున్సిపల్ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ వర్తింపు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని ఎపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లా బాలకృష్ణ అన్నారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని మునిసిపల్ పాఠశాలల నిర్వహణ, అజమాయిషీ తదితర అంశాలపై గత సంవత్సరం డిసెంబరులో రాష్ట్ర విద్యాశాఖకు బదిలీ చేస్తూ ఉత్తర్వులను విడుదల చేసినా ఇంతవరకూ ఉపాధ్యాయుల సర్వీసుకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి అధికార బదలాయింపు ఉత్తర్వులు విడుదల కాకపోవడం వలన మునిసిపల్ ఉపాధ్యాయుల ఇంక్రిమెంట్లు, ప్రొబేషన్, సర్వీస్ క్రమబద్ధీకరణ తదితర అంశాలు పరిష్కరింపబడలేదన్నారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ స్వయంగానూ మరియు ఉత్తరాంధ్రా ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు రఘువర్మ ద్వారానూ ప్రభుత్వానికి, విద్యాశాఖ మంత్రికి ప్రాతినిథ్యం చేయడం వలన నేడు ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 180 అధికార బదలాయింపు ఉత్తర్వులు వెలువడ్డాయని అన్నారు. ప్రభుత్వ, పంచాయతీరాజ్ ఉపాధ్యాయులతో సమానంగా మునిసిపల్ఉపాధ్యాయులకు కూడా ఒకే రకమైన ఉత్తర్వులు వర్తిస్తాయని వీరు తెలిపారు. గతంలో 2002లో విడుదల చేసిన ఉత్తర్వుల సంఖ్య 40 స్థానంలో ప్రస్తుత ఉత్తర్వులు అమలులోకి వస్తాయని తెలిపారు. ఫౌండేషన్ పాఠశాల మొదలు ప్రీహైస్కూల్ వరకూ గల సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులకు 4 నెలలకు మించని శలవుల మంజూరు, ఇంక్రిమెంట్లు, వేతన సవరణ, 180 రోజుల వరకూ మాతృత్వపు శలవు, ఫించను ప్రతిపాదనలు మొదలైన వాటి విషయంలో డ్రాయింగ్ డిస్బర్సింగ్ అధికారులుగా ఆయా మండల విద్యాశాఖాధికారులు పరిధిలో వుంటాయనీ, ఉన్నత పాఠశాలలు హైస్కూల్ ప్లస్ పాఠశాలలలో పనిచేస్తున్న పాఠశాల సహాయకులకు సంబంధించి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఉపవిద్యాశాఖాధికారులు డ్రాయింగ్ డిస్బర్సింగ్ అధికారులుగా వ్యవహరిస్తారని తెలిపారు. అన్ని యాజమాన్య పాఠశాలలలో పనిచేస్తున్న సెకండరీ గ్రేడు మొదలుకొని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల వరకు ఒక సంవత్సరంలోపు కాలానికి శలవు మంజూరు. అధికారాలతోపాటు సమగ్రశిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్, అసిస్టెంట్ డైరెక్టర్లు, ఉపవిద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులు పాఠశాలల డెప్యూటీ ఇనస్పెక్టర్ లకు జిల్లా విద్యాశాఖాధికారి డ్రాయింగ్డి స్టర్సింగ్అదికారులుగా వ్యవహరించడానికి వీలుగా ఈ ఉత్తర్వులు ఉపకరిస్తాయని తెలిపారు. అన్ని కార్యనిర్వాహక అధికారాలతో పాటు ఉపాధ్యాయులు విద్యా శాఖాధికారులకు ఒక సంవత్సరం మొదలుకొని 4 సంవత్సరాలకు మించకుండా శలవును మంజూరు చేసే అధికారం పాఠశాల విద్య కమీషనర్కు ఉంటుందని తెలిపారు. సాలూరు,పార్వతీపురం మొదలైన మునిసిపల్ పరిధిలో గల మండల విద్యాశాఖాధికారులు ఈ ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలని కోరారు.

ప్రగతిపథంలో చినభోగిల్లి గ్రామపంచాయతీ : రాధా శ్రీనివాస్

విశాలాంధ్ర-సీతానగరం: గతఏడాదిన్నర కాలంలో ఎమ్మెల్యే అలజింగి జోగారావుతోపాటు జిల్లా,మండలప్రజా ప్రతినిధులు, అధికారులసహాయ సహకారాలతో చినభోగిలి గ్రామ పంచాయతీని ప్రగతిపథంలో నడిపేందుకు నిరంతరం కృషిచేస్తున్నట్లు సర్పంచ్ కురమాన రాధశ్రీనివాసరావు తెలిపారు. సీతానగరంమండలం ఏర్పడినతరువాత మొదటి ఎంపీపీగా పనిచేసిన చిన్నాన్న కురమాన రాయప్పవల్ల రాజకీయ అరంగ్రేటంచేసినట్లు చెప్పారు. ఎమ్మెల్యే అలజింగి జోగారావు ప్రోత్సాహంతో సర్పంచిగా పోటీచేసి ఎన్నికైన తాను ఆయనఅడుగుజాడల్లోనడుస్తూ గ్రామాన్ని అభివృద్ధిబాటలో నడిపించడానికి కృషి చేస్తున్నట్లు సర్పంచ్ విశాలాంధ్రకు చెప్పారు. గ్రామంలో పెద్ద ఎత్తున సిసి రోడ్లు నిర్మాణాలు చేశామని తెలిపారు. ఎస్సీ వీధిలో, స్మశానవాటికలో, పెద్దవీధిలో రోడ్లు, కాలువలు నిర్మించామని చెప్పారు. నీలాటిరేవులు బాగుచేయడం, ఎప్పటికప్పుడు రహదారులుబాగు చేయడం, కాలువల్లో పూడికతీత, జంగిల్ క్లీరెన్స్ తదితరపనులు చేస్తూ గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పారు.లక్షలాది రూపాయలతో సచివాలయ భవనం, రైతు భరోసాకేంద్రం, అంగన్వాడి కేంద్రాన్ని,వెల్ నెస్ కేంద్రాన్ని, పాల కేంద్రాన్ని నిర్మిస్తున్నామని చెప్పారు. త్వరలోనే చెత్త సంపద కేంద్రాన్ని నిర్మిస్తామని చెప్పారు.గ్రామంలో 25లక్షల రూపాయలతో జలజీవన్ మిషన్ పనులు కూడా చేస్తున్నట్లు చెప్పారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా స్కూలు అభివృద్ధి పనులు చేశామని తెలిపారు.విద్యుత్తు మరియు మంచినీటి సదుపాయం, వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. పారిశుధ్యం విషయంలో ఎప్పటికప్పుడు పనులు చేస్తూ గ్రామాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నామని చెప్పారు. గ్రామంలో ఎటువంటి అత్యవసరసంఘటన జరిగిన వెంటనే స్పందించి వాళ్లకుటుంబాలకు అండగా నిలిచి సహాయాన్ని చేస్తున్నట్లు చెప్పారు. స్థానిక పెద్దలు, వార్డుసభ్యులు, గ్రామ ప్రజలు,సచివాలయసిబ్బంది, సహకారం కూడా మరువలేనిదని చెప్పారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ సహకారంతో, ఎమ్మెల్యే జోగారావు ప్రోత్సాహంతో మెరుగైన అభివృద్ధి పనులు, మౌళిక వసతులు కల్పిస్తామని చెప్పారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: ప్రజా సంక్షేమ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అల జంగి జోగారావు అన్నారు. శనివారం మండ లంలోని ఎల్ ఎన్ పురంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమమును నిర్వహించారు. ఇంటిం టికి ఎమ్మెల్యే జోగారావు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలన్నీ అభివృద్ధి చేస్తూ అర్హత ఉన్న ప్రతీ కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటి వద్దకే అందవేస్తున్న ప్రజలందరి ప్రభుత్వం మనది అని సీఎం వైఎస్ జగన్ ను మళ్లీ సీఎంగా దీవించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జక్కు ప్రవీణ్, ఎంపీటీసీ బంకూరు రవికుమార్, మండల జెడ్పీటీసీ సభ్యులు బలగ రేవతమ్మ, ఎంపీపీ మజ్జి శోభారాణి, ఏఎంసి చైర్ పర్సన్ ఎం భాగ్యశ్రీ, వైస్ చైర్మన్లు సిద్ధ జగన్నాథ రావు, మండల పార్టీ అధ్యక్షులు బోమ్మి రమేష్, ఆత్మ చైర్మన్ వై తిరుపతిరావు, మండల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచ్లు జీ శంకర్రావు, మడక విశ్వనాథం, జీ సతీష్, అర్ రామకృష్ణ, పి సూరిబాబు, ఎస్ శ్రీరాములు నాయుడు, పండు, ఇమరిక గంగ, ఎంపీటీసీ సభ్యులు బడే రామారావు, బంకూరు రవి కుమార్, వైసీపీ సీనియర్ నాయకులు బలగ నాగేశ్వరరావు, , వెంపలి గురురాజు, ముప్వల సత్యం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ఈ సమాజానికి ఆదర్శం కావాలి

విశాలాంధ్ర-సాలూరు టౌన్ : ప్రతి ఒక్క విద్యార్థి ఈ దేశం, ఈసమాజం, ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల పట్ల, కృతజ్ఞత భావంతో ఉండాలి అని సాలూరు టౌన్ ఎస్ఐ నారాయణరావు తెలిపారు. సాలూరు పట్టణం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మీకై. .మేము వెల్ఫేర్ అసోసియేషన్, శ్రీగౌరమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసాము.ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా టౌన్ ఎస్ఐ నారాయణరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్సై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ యువత ఈ దేశానికి ఎంతో ఆదర్శం అని మీ తల్లిదండ్రులు కాలేజీ, స్కూల్ కి వాళ్ళ కన్నా కళలను మీ ద్వారా నెరవేరుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి శ్రీనివాసరావు, ఎస్.ఎస్.ఎస్ చిరంజీవులు, ఎస్ ఎస్ ఎస్ నాయుడు, సభ్యులు అధ్యక్షులు ఇప్పిలి దిలీప్ కుమార్, సిహెచ్ ఉమా శంకర్ రాజు, కిషోర్, విశ్వనాథం, సూర్య, వెంకట్రావు పాల్గొన్నారు.

పోలవరం కాలువకు భూములు పోతే మాకు దిక్కేమిటి?

- చెరువుల మీదుగా పోలవరం కాలువను తీసుకెళ్లాలని రైతులు డిమాండ్

విశాలాంధ్ర-శృంగవరపుకోట: పోలవరం కాలువ కోసం భూములను బలవంతంగా తీసుకుంటే మాకు దిక్కేమిటని రైతులు ఆవేదన చెందు తున్నారు. ఎస్.కోట మండలం, వెంకటరమణపేట గ్రామంలో మల్లిపూడి, దాంపురం రెవెన్యూ పరిధిలో సుమారు ఒక కిలోమీటర్ పొడవునా 36 ఎకరాల భూసేకరణ కోసం వెంకటరమణపేటలో భూసేకరణ ప్రత్యేక ఉపకలెక్టర్ బి.సుదర్శన్ దొర ఆధ్వర్యంలో శనివారం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో పలువురు రైతులు మాట్లాడుతూ వంద కుటుంబాలకు చెందిన భూములు పోతే ఏం చేసి బ్రతకాలన్నారు. కాలువ కోసం భూసేకరణ చేయకుండా ఇక్కడ ఉన్న నాలుగు చెరువుల భూమిలోంచి కాలువ తవ్వితే రైతులు ఒక్క సెంటు భూమి కూడా కోల్పోరని, ఏ రైతుకు నయాపైసా నష్టపరిహారం చెల్లించనవసరం లేదన్నారు. ఇదే విషయాన్ని గ్రామ సభలో తీర్మానం చేసి పై అధికారులకు పంపి ఆదుకోవాలని రైతులు, నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోరాట కన్వీనర్ చల్లా జగన్ మాట్లాడుతూ రైతుల అభ్యర్థన మేరకు నాలుగు చెరువుల గుండా కాలువ మళ్లించాలని, లేని పక్షంలో భూమికి బదులు భూమి ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ గ్రామ సభలో మాజీ సర్పంచ్ సాదు, మాజీ ఎంపీటీసీ కనిశెట్టి ఈశ్వరరావు, ఎంపీటీసీ రామచంద్రరావు, పోలవరం ఎడమ కాలువ డీఈఈ లక్ష్మీ సుధా, తహశీల్దార్ డి.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యాసంబంధ ఒత్తిడిని జయించే అంశంపై అవగాహనా సదస్సు

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : జె.ఎన్.టి.యు. జి.వి.లో శనివారం మొదటి సంవత్సర విద్యార్థులకు విద్యాసంబంధ ఒత్తిడిని జయించే అంశంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఆంధ్రా యూనివర్సిటీ సైకాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎమ్వీఆర్ రాజు ఈ కార్యక్రమంలో "మనల్ని మనం తెలుసుకోవడం - ఒత్తిడిని జయించడం" అనే అంశాలపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ రాజు మాట్లాడుతూ "జాతి, కుల, మత భేదాలతో సంబంధం లేకుండా ప్రతిఒక్కరు ప్రజ్ఞావంతులుగా జన్మిస్తారు. మనలో ఉన్న సామర్థ్యాలను గుర్తించడం ఆవశ్యకం. ఒత్తిడిని ఎదుర్కోలేకపోతే అది మానసిక అనారోగ్యాలకు దారితీయవచ్చు. అవసరాన్ని మించి ఇంటర్నెట్, సామజిక మాధ్యమాల వినియోగించడం కూడా ఒత్తిడికి మానసిక రుగ్మతలకు దారితీయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బి. ఎస్. & హెచ్. ఎస్. ఎస్. విభాగాధిపతి డాక్టర్ జి. జె. నాగరాజు, బోధన మరియు బోధనేతర సిబ్బంది, మొదటి సంవత్సర విద్యార్థులు పాల్గొన్నారు.

ఇల్లు నిర్మాణాలు వేగవంతం చేయాలి : ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు

విశాలాంధ్ర-వేపాడ: జగనన్న గృహ నిర్మాణాలు లబ్ధిదారులు వేగవంతం చేయాలని ఏమ్.పి.పి దొగ్గ సత్యవంతుడు(సతీష్)అన్నారు.శనివారం హౌసింగ్ దినోత్సవం సందర్భంగా మండలంలోని బొద్దాం, పాటూరు గ్రామాలలో మండల ప్రత్యేకాదికారి లక్ష్మీనారాయణ అద్వర్యంలో అయా గ్రామాలలో మండల అధికారులు గృహ నిర్మాణ లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేసి వారి యొక్క ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు మాట్లాడుతూ వీలైనంత త్వరగా గృహాలను పూర్తి చేసి ప్రజలకు అందించాలని అధికారులను ఆదేశించారు. వైయస్సార్ జగనన్న కాలనీల్లో వేగంగా ఇళ్ళ నిర్మాణాలతో పాటు, కాలనీల్లో మౌలిక వసతులు సదుపాయాలపై అధికారులతో సమీక్షించారు.కాలనీలు అందరికీ ఆదర్శంగా ఉండాలని మురికివాడలుగా కనిపించడానికి వీల్లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాయి కూర్మనాథ్ పట్నాయక్,తహశీల్దారు ఏస్. కృష్ణం రాజు , ఏపీఓ సన్యాసినాయుడు, మండల అధ్యక్షులు ముమ్ములూరి జగన్నాథం, ఆర్డబ్ల్యూఎస్ జేఈ దేవి, ఎంపీటీసీలు పిల్లా లక్ష్మి, ద్వారపూడి మంగమ్మ, ఎర్రా సన్యాసిరావు,కొట్యాడ రమణమూర్తి, గంగు నాయుడు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ప్రస్తుత సమాజంలో అభ్యుదయ సాహిత్యం అవసరం

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : ప్రస్తుత సమాజంలో అభ్యుదయ సాహిత్యం అవసరం ఎంతైనా ఉందని అభ్యుదయ కవి రెడ్డి శంకరరావు కవిత సంపుటి కాలం ఒడిలో ఆవిష్కరణ సభలో ప్రసంగించిన వక్తలు అభిప్రాయపడ్డారు. పూర్వ ఉత్తరాంధ్రా ఎమ్మెల్సీ శర్మ.. కేంద్ర సాహిత్య అకాడమీ కమిటీ సభ్యులు ప్రముఖ రచయత అట్టాడ అప్పల నాయుడు.. కవి.. ప్రముఖ రచయత గంటెడ గౌరు నాయుడు గారు. మాట్లాడుతూ ఒక వైపు ప్రపంచీ కరణ మరో వైపు మతోన్మాదం లౌకిక బారతావని లో తీవ్ర మనిషిని పరాయి వాణ్ణి చేస్తున్న సమయం లో అభ్యుదయ రచయితల.. కవులు గొంతుక వినిపించాలి. ప్రశ్నించే హక్కు కాపాడు కొనడానికి పోరాడాల్సి వస్తుందని. ప్రశ్నించే వారిని ఉపాచట్టం తో నిర్బంధించారు అయిన చరిత్రలో తిరుగు బాట్లు నీ ఏ పాలకూలు ఆపలేక పోయారని. అలాగే నేటి యువతకి అభ్యుదయ సాహిత్యం.. గ్రంథాలయాల ప్రాముఖ్యత తెలియజెప్పాలని అన్నారు.. సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి చీకటి దివాకర్ అధ్యక్ష తన గురజాడ గ్రంథాలయం లోజరిగిన ఈసబలో కవి సుంకరి గొపాలయ్య గ కాలం ఒడిలో పుస్తక సమీక్ష చేశారు. చివరిగా పుస్తక రచయిత రెడ్డి శంకరరావు మాట్లాడారు..

మున్సిపల్ హెచ్ఎం లకు డీడీవో అధికారాలు హర్షణీయం

విశాలాంధ్ర-పార్వతీపురంరూరల్: మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ప్రధానోపాధ్యా యులకు డ్రాయింగ్ అండ్ డిస్బర్స్మెంట్ అధికారాలు కల్పిస్తూ ప్రభుత్వం జీవో నంబర్ 180 ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం శని వారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని పురపాలక ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న హెచ్ఎం లకు డిడిఓ అధికారాలు కల్పించాలని ఎన్నోఏళ్లుగా కోరుతున్నామ న్నారు.ఎట్టకేలకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో నేడు మున్సిపల్ హైస్కూల్ హెడ్మాస్టర్లకు చిరకాల వాంఛ అయిన డి డి వో అధికారాలను కల్పిస్తూ విద్యాశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేయడం ఎంతో హర్షణీయమని సామల పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులు వలన జిల్లా పరిషత్, ప్రభుత్వ హెచ్ఎం లతో సమానంగా మున్సిపల్ హై స్కూల్ హెచ్ఎంలకు తమ పాఠశాల సిబ్బందికి సంబంధించిన జీతభత్యాలు,పే ఫిక్సేషన్, అన్ని రకాల సెలవుల మంజూరు తదితర అధికారాలను కలిగి ఉంటారన్నారు. ఇందువల్ల మున్సిపల్ ఉపాధ్యాయులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు..

వైసీపీ అరాచక పాలనపై ప్రజల్లోకి తీసుకెళ్ళాలి : బొబ్బిలి చిరంజీవులు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ :తెలుగుదేశం పార్టీ రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశంలో పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బొబ్బిలి చిరంజీవులు శనివారం పాల్గొన్నారు. మంగళగిరిలో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఇదేం కర్మ అనే కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నిర్వహించి రాష్ట్రస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక అరాచకాలు, హింసలు ,అఘాయిత్యాలు, హత్యలు తదితరువి ఆంధ్రప్రదేశ్లో జరిగాయని ఇది ప్రజల కర్మ అనే చంద్రబాబు నాయుడు సూచించారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనపై ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లోకి తీసుకు వెళ్ళవలసిన అవసరం ఎంతైనా ఉందని దీనిని తెలుగుదేశం పార్టీ పూర్తిస్థాయిలో నిర్వహించవలసిన అవసరం ఉందన్నారు రాష్ట్రాన్ని ప్రజల్ని కాపాడుకోవాల్సిన బాధ్యత టిడిపి పై ఉందని తెలిపారు. రానున్న రోజుల్లో వీటన్నిటికీ చరమగీతం పాడడానికి పూనుకోవాలని చంద్రబాబునాయుడు సూచించారని దిశా నిర్దేశ చేశారని తెలిపారు.

పోలీస్ స్టేషన్ను డీఎస్పీ పరిశీలన

విశాలాంధ్ర-పాలకొండ: డీఎస్పీ జి. కృష్ణారావు శనివారం చినమేరంగి పోలీస్ స్టేషన్ను సందర్శించారు. ముందుగా స్టేషన్ రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఫోర్స్మెంట్ పెంచాలని, నాటు సారా నిర్మూలన పకడ్బందీగా చేయాలని సూచించారు. స్టేషన్లో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. అలాగే ఫిర్యాదు చేయడానికి వచ్చిన సిబ్బందితో గౌరవ ప్రదంగా మెలగాలని, అక్రమ పశువుల రవాణా, కోడి పందేలు చట్టవిరుద్ధమైన చర్యలని ఇవి ఎవరైనా ఆడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుదాం

విశాలాంధ్ర-పాలకొండ: పట్టణంలో పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుదామని ఎమ్మెల్సీ పి. విక్రాంత్, సబ్ కలెక్టర్ నూరుల్ కమర్లు పేర్కొన్నారు. శనివారం పట్టణంలో దుర్గగుడి జంక్షన్ ఏలాం జంక్షన్ వరకు విద్యార్థులతో బారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణాన్ని సుందరంగా తీర్చిద్ది ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించి అంటువ్యాధులకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ ర్యాలీలో చైర్పర్సన్ వై. రాధాకుమారి, కౌన్సిలర్లు, సచివాలయాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బాడంగిలో దిశ చట్టం, మహిళా సాధికారతల పై అవగాహన

విశాలాంధ్ర-తెర్లాం/బాడంగి : శనివారం భాడంగి మండలం లో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా 6వ రోజు బాడంగి గ్రంథాలయంలో ఉక్కు మహిళ మాజీ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా దిశ చట్టం మరియు మహిళా సాధికారత పై అంశం పై గ్రంథాలయ పాఠకులకు, విద్యార్థిని,విద్యార్థులకు బాడంగి ఎస్సై జయంతి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలు మంచి ప్రవర్తన కలిగిన ఉండాలని సూచించారు. చట్టాల పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. దిశ యాప్ మహిళలకు ఎలా ఉపయోగపడుతుందో తెలియజేసారు. దిశ చట్టం అమలు చేయడం లో రాష్ట్ర స్థాయి అవార్డు గ్రహీత బాడంగి యస్.ఐ జయంతి కీ, పిన్న వయస్సులోనే ఉన్నత పదవిని చేపట్టిన ఉత్తమ ప్రజా ప్రతినిధిగా సేవలు అందించిన బాడంగి ఎం.పి.పి గౌరీ బాడంగి గ్రంథాలయం తరుపున సన్మానం చేశారు. తదుపరి బాడంగి గ్రంథాలయంతో పాటు సమాజానికి ఉత్తమ సేవలు చేస్తున్న బాడంగి ఎం ఎల్ ఓ రవి బాబును, గ్రంథాలయాధికారి దుర్గా ప్రసాద్ ను అభినందిస్తూ బాడంగి యస్. ఐ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భోగి గౌరి, జడ్పీటీసీ రామారావు,కేజీబీవీ ప్రిన్సిపాల్ నజియా, వివిధ పాఠశాల, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

భారీ బందోబస్తు నడుమ రహదారి విస్తరణ పనులు

విశాలాంధ్ర-గజపతినగరం: భారీ బందోబస్తు నడుమ గజపతినగరం రహదారి 26 విస్తరణ పనులు శనివారం ప్రారంభమయ్యాయి. అయితే విస్తరణ పనులు గజపతినగరం పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమయ్యాయి. జాతీయ రహదారుల డి ఈ కే వి ఎల్ నరసింహారావు గజపతినగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్సై సిహెచ్ గంగరాజు బి భాగ్యం డి రవి ఆధ్వర్యంలో జెసిబి లతో ఆక్రములను తొలగించారు. ఇదిలా ఉండగా కొంతమంది వ్యాపారులు స్వచ్ఛందంగా తొలగించుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు 50 మంది స్పెషల్ టాస్క్ ఫోర్స్ తో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ విస్తరణ పనుల్లో రెవెన్యూ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాథమిక స్థాయిలో చికిత్స ఎంతో ప్రదానం

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్ : ప్రాథమిక స్థాయిలో చికిత్స అందజేయడం ఎంతో ప్రధానమని పీపుల్స్ హెల్త్ సొసైటీ ఫౌండర్ మరియు డైరెక్టర్, జనవిజ్ఞాన వేదిక వ్యవస్థాపకులు డా. వి.బ్రహ్మారెడ్డి అన్నారు. ప్రథమ చికిత్స పై రెండు రోజుల శిక్షణా తరగతుల్లో భాగంగా శనివారం గురజాడ పబ్లిక్ స్కూల్లో ప్రాథమిక చికిత్సపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బ్రహ్మారెడ్డి ప్రమాదాలు జరిగేటప్పుడు ప్రాథమిక చికిత్స ఏ విధంగా చేయాలి, చిన్న చిన్న గాయాలు శుభ్ర పరచడం, కట్లు వేయడం, కట్టుకట్టడం పై అవగాహన కల్పించారు. అనంతరం శిక్షణలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లను క జనవిజ్ఞాన వేదిక జాతీయ నాయకులు డాక్టర్ ఎం వి ఆర్ క్రిష్ణాజీ,ఆంధ్రప్రదేశ్ యువజన సర్వీసుల శాఖ అధికారి మూర్తి అందజేశారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు యోహాన్, దప్పు శీను ఇంద్రజాల ప్రదర్శన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీపుల్స్ హెల్త్ సొసైటీ ప్రాజెక్టు మేనేజర్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు సుజాత, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు రమేష్ రాజా, మంజూరు బాషా పాల్గొన్నారు.

ఝాన్సీ లక్ష్మీబాయి ధైర్య సాహసాలే జనసేనకు ఆదర్శం

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: వీరవనిత,ధీరశాలి, స్వాతంత్ర్య సమరయోధురాలు ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఉదయం స్థానిక బాలాజి జంక్షన్ వద్ద అంబేత్కర్ సామాజిక భవనంలో ఝాన్సీ లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాల వేసి జనసేన నాయకులు నివాళులర్పించారు.ఈ సందర్భంగా జనసేనపార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు మాట్లాడుతూ ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని వారిపై తిరుగుబాటు చేసిన శూరురాలు, ధీరవనిత ఝాన్సీ లక్ష్మీబాయి ని నూతన రాజకీయాల్లో మార్పు తెద్దామని ఓ సంకల్పంతో పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని పెట్టారని, ఇటువంటి పార్టీలో మహిళా విభాగానికి ఝాన్సీ లక్ష్మీబాయి లాంటి వీర వనితను ఆదర్శంగా తీసుకొని, జనసేన పార్టీ ఝాన్సీ వీర మహిళా విభాగం అని పెట్టారని ఇటువంటి వీర వనిత ఝాన్సీ లక్ష్మీబాయి నీ అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రవితేజ,ఏర్నాగుల చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం ఏటిడబ్ల్యూఓ పాయింట్ ఎత్తేస్తారా?

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: పార్వతీపురం సహాయ గిరిజన సంక్షేమ అధికారి కార్యాలయం పాయింటును ఎత్తేస్తారని విరిని సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి సాయిబాబు, పి రంజిత్ కుమార్ అన్నారు. శనివారం ఈ సందర్భంగా సాయిబాబు, రంజిత్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ సాలూరు సహాయ గిరిజన సంక్షేమ శాఖ అధికారి పాయింట్ ఎత్తేసి విజయనగరం కేంద్రంలో ఏర్పాటు చేయడం సరైంది కాదని అంటే సాలూరు ఏటిడబ్ల్యూఓ పాయింట్ ను యధావిధిగా ఉంచి, విజయనగరం లో ఏటిడబ్ల్యూఓ పాయింట్ ను ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్నారు. అలాకాకుండా ప్రభుత్వము పార్వతీపురం సహాయ గిరిజన సంక్షేమ శాఖ అధికారి పాయింట్ పాయింటే ఎత్తేయడం ఎంతవరకు సరైంది కాదన్నారు. ఇప్పుడు పార్వతీపురం ఏటిడబ్ల్యూఓ పాయింట్, తరువాత డిప్యూటీ డైరెక్టర్ పోస్ట్ ఆ తర్వాత పార్వతీపురం ఐటీడీఏ పీవో ఆఫీసు ఎత్తేస్తారా అని రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి, గిరిజన శాఖ మంత్రి ని అడుగుతున్నామన్నారు. పార్వతీపురం సహాయ గిరిజన సంక్షేమ అధికారి పాయింట్ యధావిధిగా ఉంచి, విజయనగరం జిల్లాలో కొత్తగా సహాయ గిరిని సంక్షేమ అధికారి పాయింట్ ఏర్పాటు చేయాలని గిరిజన సంక్షేమ సంఘం తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఘనంగా వేప, రావిచెట్టుల కళ్యాణం

విశాలాంధ్ర-సీతానగరం: కార్తీక బహుళ దశమి సందర్భంగా శనివారం సాయంత్రం స్థానిక ఉన్నత పాఠశాల వద్ద అశ్వత నింబ వృక్షకళ్యాణం జరిగింది. వేప, రావిచెట్టుకు కళ్యాణం చేయడంవల్ల సమస్తదోషాలు, వివాహేతరదోషాలు, సంతాన సమస్యలు నివారణ జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.దీనివల్ల గ్రామానికి, ప్రజలకు జయంకలుగుతుందన్నారు.ఈఅశ్వత నింబ వృక్షాలకు వివాహం చేయడంవల్ల గ్రామంలో ఉండే సమస్తబాధలు నివారణ జరుగునని చెప్పారు.ఈకళ్యాణాన్ని మకర కుండల సన్మానితులు పురోహిత బ్రహ్మ పోలాకి రాజానవీన్ కుమార్ ఆచార్య ఆధ్వర్యంలో జరిగింది. పెద్దఎత్తున భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.ఆదివారం అన్న సంతర్పణ కార్యక్రమం చేస్తామని భక్తులు చెప్పారు.

గృహ నిర్మాణాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలి

ఎంపీడీవో ఆకిబ్ జావిద్ తాహసిల్దార్ శివన్నారాయణ

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: గృహ నిర్మాణాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలి ఎంపీడీవో ఆకిబ్ జావిద్, తాహసిల్దార్ శివన్నారాయణ అన్నారు. శనివారం మండలంలోని పుట్టూరు గ్రామంలో మండల అధికారుల బృందం పర్యటించి జగనన్న లేఔట్లను పరిశీలించారు. ఇంకా ఇల్లు నిర్మించని లబ్దాలందరినీ పిలిచి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అఖిబ్ జావిద్, తాహసిల్దార్ శివన్నారాయణ లు మాట్లాడుతూ ప్రభుత్వము గత మూడేళ్ల క్రితం స్థలాన్ని ఇచ్చి ఇల్లు మంజూరు చేసిందని అదేవిధంగా ఇల్లు కట్టుకోవడానికి కొంత మొత్తాన్ని కూడా ప్రభుత్వం మంజూరు చేస్తుందని అయినప్పటికీ ఇంతవరకు ఇల్లులు పూర్తి చేయకపోవడంపై కారణాలేటిని లబ్ధిదారులను ప్రశ్నించారు ప్రభుత్వము అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నప్పటికీ లబ్ధిదారులు ముందుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందని అందరూ సొంతింటి కలలను నెరవేర్చుకోవాలని అన్నారు. ఇంతవరకు ఎవరైతే ఇల్లులు ప్రారంభించలేదు వారందరినీ ఒక దగ్గర కూర్చోపెట్టి గ్రామ సభను నిర్వహించి సర్పంచ్, ఎంపిటిసి, గ్రామ కార్యదర్శి, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు మధ్యన అందర్నీ పేరుపేరునా ఇల్లు నిర్మాణం పై అడిగి తెలుసు కోవాలన్నారు. ఇంకా ఎవరైనా నిర్మాణం ప్రారంభించక పోతే వాటిని రద్దుచేసి మరొకరికి ఇల్లును ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి మండల స్థాయి అధికారుల వరకు అధిగమించేందుకు కృషి చేయాలని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఇదేవిధంగా గ్రామ పెద్దలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని లబ్దారులకు అవగాహన కల్పించి శత శాతం పూర్తయ్యే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్ డి చిరంజీవులు, వెలుగు ఏపీఎం సురేష్ ,ఈవోపీఆర్డి కృష్ణుడు,గృహనిర్మాణ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్లు భాస్కరరావు గుంపస్వామి, పంచాయతీ సెక్రెటరీ అప్పలనాయుడు, తిరుపతిరావు, మాజీ సర్పంచ్ యోగి రెడ్డి రమణమూర్తి, పంచాయతీరాజ్ శాఖ టెక్నికల్ అసిస్టెంట్ సురేష్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

అప్పయ్యపేటలో పెద్దఎత్తున అభివృద్ధి పనులు : ఎంపిటిసీ

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని పెదబోగిలి మేజర్ గ్రామ పంచాతీలో ఆవాసగ్రామమైన అప్పయ్యపేటగ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని ఎంపిటిసి బురిడి కుసుమకుమారి సూర్యనారాయణ చెప్పారు. విశాలాంధ్రతో మాట్లాడుతూ మంత్రి బొత్ససత్యనారాయణ సోదరుడు బొత్స లక్ష్మణరావు, ఎమ్మెల్యే జోగారావు ప్రోత్సా హంతో రాజకీయాల్లో అడుగు పెట్టినట్లు చెప్పారు. అప్పయ్యపేట సుమారు 60లక్షల రూపాయలతో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేశామని తెలిపారు.ఎజ్జాడ పొలానికి వెళ్లే రహదారిలో పెద్ద స్లాబ్ కల్వర్టు నిర్మించి రైతుల ఇబ్బందులు తొలగించామని చెప్పారు. రాష్ట్రీయ రహదారిపై, బీసి కాలనీలో, చిటికెలవీధిలో, కాపువీధిలో రోడ్లు నిర్మాణాలు చేశామని తెలిపారు. సీతానగరం గూడెం వీదిలో, బుడ్డిపేటలో కూడా రోడ్లునిర్మాణాలు చేశామని చెప్పారు. ఎమ్మెల్యే అలజింగి జోగారావు సహకారంతోఅభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ఎల్లపుడూ కృషి చేస్తున్నట్లు చెప్పారు.గ్రామంలోని జగనన్న లేఅవుట్లో అర్హులకు ఇళ్ల పట్టాలు ఇప్పించి నిర్మాణాలు వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. పెదబోగిలి పంచాయతీపెద్దలు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు,వాలంటీర్లు సహకారం మరువలేనిదని చెప్పారు.

మద్యం సేవించి వాహనములు నడపరాదు :ఎస్సై అమ్మన్న రావు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: మద్యం సేవించి వాహనములు నడపరాదని ఎస్సై అమ్మనరావు అన్నారు శనివారం కొత్తవలస . వెంకంపేట చెక్ పోస్ట్ వద్ద వాహనలును తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై వాహన సాధకులతో మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. లైసెన్సులతోపాటు వాహనానికి అనుమతి పత్రాలు ఉండాలన్నారు. అధిక స్పీడు అధిక లోటుతో ప్రయాణాలు చేయరాదన్నారు.ఇంటి వద్ద బయలుదేరి మళ్లీ ఇంటికి క్షేమంగా చేరుకోవాలిని అన్నారు రోడ్డు ప్రమాదాలకు దూరంగా ఉండాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలు ఆధ్వర్యంలో దిశ చట్టంపై అవగాహన

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : జిల్లా గ్రంథాల సంస్థ కార్యదర్శి వారి ఆదేశాల మేరకు 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శనివారం గరుగుబిల్లి శాఖ గ్రంథాలు ఆధ్వర్యంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల కళాశాల యందు దిశా చట్టము కింద అవగాహన సదస్సు కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ శ్రీదేవి చే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జి రామలక్ష్మి, కళాశాల లైబ్రరీను రత్నాలమ్మ , గరుగుబిల్లి శాఖ గ్రంథాలయ నిర్వాహకులు నల్ల మధుసూధనరావు పాల్గొన్నారు. దిశా చట్టము పై నలుగురు వక్తలము పిల్లలకు అనేక విషయములు బోధించారు.

క్వారీలను పరిశీలించిన మైన్స్ డీడీ బాలాజీ నాయక్



విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని వీలుపర్తి పంచాయతీ శివారు పెద దుంగాడ పరిధిలోని సర్వే నంబర్ 7 లో నిర్వహిస్తున్న రాతి క్వారీలను శనివారం జిల్లా భూగర్భ గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ బాలాజీ నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మహావీర్ క్వారీతోపాటు అక్కడి నిర్వహణలో ఉన్న మరికొన్ని రాతి క్వారీలను పరిశీలించి వారి యజమానులతో పలు అంశాలపై చర్చించారు. అంతకుముందు ఆర్.ఆర్ ఇంజనీరింగ్ సర్వీసెస్ కంపెనీ నిర్మాణం చేపట్టే క్రషర్ స్థలాన్ని పరిశీలించడంతో పాటు అదే క్రషర్ కు సంబంధించి రాతి క్వారీని కూడా పరిశీలించారు. కాగా నేటికీ 10 ఏళ్లుగా ఇదే ఏరియాలో రాతి క్వారీలు, క్రషర్లు నిర్వహణలు జరుగుతున్న ఏనాడు రాని భూగర్భ గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఈనాడు పరిశీలనకు రావడం పై పలు అనుమానాలకు దారితీస్తుందని పలువురు విమర్శిస్తున్నారు.అలాగే నూతనంగా నిర్మాణం చేపట్టే క్రషర్ కు రహదారి ఇబ్బంది ఏర్పడినందున క్రషర్ యజమానుల అర్జీమేరకు డి.డి పరిశీలనకు వచ్చినట్టు తెలుస్తుంది.ఈ విషయమై డి.డిని వివరణ కోరగా జనరల్ సర్వే నిమిత్తం వచ్చినట్టు తెలిపారు.ఈయన వెంట ఏ.డి మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తలదించుకొని చదివితే ... చదువు తల ఎత్తుకొనేలా చేస్తుంది....

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : తల దించుకొని చదవటం ద్వారా తల ఎత్తుకొనేలా చేస్తుంది. ఒక్క పుస్తకామేనని జిల్లాఆడిట్ అదికారిణి బి.అరుణకుమారి 55 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో మహిళా సాదికరకత కార్యక్రమానికి ముఖ్య అతిదిగా పాల్గొని విధ్యార్థులకు సూచించారు. ముందుగా మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధి చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ. గురుకుల పాఠశాల జిల్లా కొ ఆర్డినేటరీ చంద్రవతి మాట్లాడుతూ మహిళలు అందరూ అన్నీ రంగాలలో ముందుండాలని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా గాంధాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి ఎన్ లలిత గ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సిబ్బంది పాఠకులు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

విశాలాంధ్ర-పాలకొండ: వీరఘట్టం మండలం, తలవరం గ్రామంలో ఉన్న పాఠశాలను స్థానిక విద్యాశాఖ ప్రాంతీయ నిఘా అధికారి పీవీ రవికుమార్ శనివారం తనికీలు నిర్వహించారు. ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బోధనలు ఏవిధంగా చేస్తున్నారని ఆరా తీశారు. మధ్యాహ్న భోజనం సక్రమంగా అమలు చేస్తున్నారా లేదా అని తనిఖీలు నిర్వహించారు. అలాగే మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి సంతృప్తికరంగా ఉందన్నారు. ఆయనతోపాటు విజిలెన్స్ ఇన్స్పెక్టర్ రామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.